# పతాకం న్యూస్

APTEL/25/A2082

PATHAKAM NEWS TELEGU DAILY // తెలుగు దినపత్రిక

సంపుటి : 01 | సంచిక : 55 | విశాఖపట్నం | 25-11-2025 మంగళవారం | చీఫ్ ఎడిటర్ : ఎస్.ఎస్. రాజు | పేజీలు: 8 | వెల: రూ.5/-

Volume : 01 | Issue : 55 | VISAKHAPATNAM | 25-11-2025 TUESDAY | CHIEF EDITOR: S.S. RAJU | Pages:8 | Rate: Rs.5/-



రిపోర్టర్లు కావలెను

పతాకం న్యూస్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు శ్రీకాకుళం, పాడేరు, గోదావరి జిల్లాలు తో పాటు ఆంధ్రప్రదేశ్‌లో గల రాయలసీమ, జిల్లాలో జిల్లా రిపోర్టర్స్ కావలెను.

అనుభవం ఉన్న వారికి మొదట ప్రాధాన్యత ఇవ్వబడును.

ప్రతి వార్త ఉన్నది ఉన్నట్టుగా రాసి చూపిద్దాం రండి...

ఆఫీస్ ఇంఛార్జ్ : ఎల్.కృష్ణ రావు

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

9516171797, 9849349934






# ఆయుష్ డాక్టర్లను మోసం చేసిన గజదొంగ!

# ధనుంజయరావు

- గౌరవ హైకోర్టుని మోసం చేసిన గజదొంగ డిడి ధనుంజయరావు
- కోర్టు ఆదేశాల మేరకు ఉన్న 21 పోస్టులు పక్కన పెట్టకుండా... 72 పోస్టులు ఏ విధంగా ఇచ్చారు?
- ఆయుష్ కమిషనర్‌కే తెలియకుండా .... హైకోర్టుకు తప్పుడు నివేదిక ఇచ్చిన డిప్యూటీ డైరెక్టర్ ధనంజయుడు...
- ఒక వైద్యాధికారి కాంట్రాక్ట్ పై నియామకమైన... రెగ్యులర్ గా నియామకమైన...., అతని డ్యూటీ రోగులను పరీక్షించి వైద్యం చేయడం...
- కాని, కాంట్రాక్ట్ పద్ధతి న పనిచేస్తున్న వైద్యాధికారుల విధులు (నేచర్ అఫ్ వర్క్) వేరుగా ఉన్నాయని తప్పుడు నివేదిక ఇచ్చి కోర్టుని తప్పుదోవ పట్టించిన ఘనుడు డిప్యూటీ డైరెక్టర్ ధనుంజయుడు...
- ఆయుష్ శాఖలో ఎన్ఆర్ హెచ్ఎం వైద్యులను మోసం చేసిన ఆయుష్ దొంగ ధనుంజయ రావు
- కాంట్రాక్టు వైద్యులు జీవితాలను నాశనం చేసిన ఏపీ గజదొంగలు డి డి మరియు బినామీ డాక్టర్ రఘు

(పతాకం మేజర్ న్యూస్)

**ఆయుష్ శాఖలో దొంగలు పడ్డారు అంటే ఏదో అనుకున్నాం, ఏముంది లే అవినీతి అక్రమాలు కేర్ అఫ్ అడ్రస్ ఆయుష్ లో చేసారు అనుకున్నాము, కానీ గౌరవ హైకోర్టు ని మోసం చేశారంటే డిడి ధనుంజయుడు ఎంత ఘటికుడో దీన్ని బట్టి అర్థమవుతుంది.**


ఆయుష్ శాఖలో నిండుగా ముంచారు అనుకుంటే అదేం కాదండోయ్. డిడి ధనుంజయుడు అంటే మామూలోడు కాదంటా. మనిషి నిండా విషం చిమ్మిన పాము లాంటోడు. పైస్థాయి అధికారులైన నా మాట వినవలసిందే అనే చందంతో ఉంటాడంట. డిడి ధనుంజయుడు మాట ఎవురు వినకపోయిన ఆయుష్ శాఖలో ఉన్నా పై అధికారులను ట్రాన్స్‌పర్ చేయించగలిగే ధైర్యాలి మా ధనుంజయుడు అని బినామీ డాక్టర్ రఘు అంటున్నాడు అంట. అంటే దీన్నిబట్టి అర్థం ఏంటంటే అయిష్ శాఖ అంతా నా గుప్పిట్లో ఉంది.. ఎవరూ ఏమి పీక లేరు అని పై అధికారులైనా, ఎవడైన నామాట వినాల్సిందే అని ధనుంజయుడు అంటున్నాడంట! బినామీ డాక్టర్ రఘు బృందం తోటి.

సరే పాయింట్ కి వద్దాం.. గౌరవ హైకోర్టును మోసం చేసిన విధానం చూస్తూ ఉంటే ఆయుష్ శాఖలో కోర్టు ఆదేశాల మేరకు ఉన్న 21 పోస్టులు పక్కన పెట్టకుండా ఆనాడు కమిషనర్ ట్రాన్స్‌పర్ అయిపోయిన మరుక్షణమే డిడి ధనుంజయుడు కోర్టుకు తప్పుడు నివేదికల ఇచ్చి కాంట్రాక్ట్ పద్ధతులో పనిచేస్తున్న వైద్యాధికారులు విధులు నేచర్ అప్ వర్క్ వేరుగా ఉంటాయని కోర్టుకి తప్పుడు నివేదిక ఇచ్చి, తప్పుదోవ పట్టించి ఆయుష్ శాఖను గౌరవ కోర్టుని మోసం చేసిన ఘనుడే డిడి ధనుంజయుడు. అదేవిధంగా కాంట్రాక్టు వైద్యులు జీవితాల్ని పూర్తిగా నాశనం చేసి.. రెగ్యులర్ డాక్టర్లు వేరు అని కాంట్రాక్ట్ డాక్టర్లు వేరుగా వైద్యం చేస్తారని కోర్టుకి తప్పుడు నీవేదక ఇచ్చిన ఏపీ గజదొంగ డిడి ధనుంజయుడు బినామీ డాక్టర్ రఘు బృందం! ఆ విధంగా కోర్టును తప్పుదావ పట్టించి 21 పోస్టులు పక్కన పెట్టకుండా 72 పోస్టులు కోర్టును, గవర్నమెంట్‌ను మోసం చేసి ఇచ్చేసిన ఆయుష్ శాఖ దొంగ మన డిడి ధనుంజయుడు.! 21 పోస్టులకు ఆర్థిక శాఖ అనుమతులు లేవు ఎందుకు లేవు.. ఏ విధంగా లేవు డాక్టర్ని ఎట్లా మోసం చేశాడు.

**గౌరవ కోర్టుని, ఆర్థిక శాఖని,ఆయుష్ డిపార్ట్‌మెంట్‌ను నిండా ముంచిన డిడి ధనుంజయుడు పై మరికొన్ని కథనాలు అతి త్వరలో**

## జూన్‌లోగా స్మార్ట్ ఫ్యామిలీ కార్డులు

# జారీ చేయాలి: చంద్రబాబు



**అమరావతి, పతాకం న్యూస్:** ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టంపై అధికారులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుటుంబ సమగ్ర సమాచారంతో స్మార్ట్ ఫ్యామిలీ కార్డ్ ఉంటుందన్నారు. రియల్ టైమ్ గవర్నెన్స్ డేటా లేక్‌తో కుటుంబం, వ్యక్తుల వివరాలను సేకరించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ పథకాలు, పౌరసేవల పర్యవేక్షణకు స్మార్ట్ ఫ్యామిలీ కార్డ్ ఒక్కటే ఉంటుందని తెలిపారు. కుటుంబ సాధికారిత కోసం ఈ వ్యవస్థను వినియోగించాలని చంద్రబాబు సూచించారు. కుటుంబం ఒక యూనిట్‌గా ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టం అమలు చేయాలని సీఎం పేర్కొన్నారు. రాష్ట్రంలోని 1.4 కోట్ల కుటుంబాలకు జూన్ నాటికి క్యూఆర్ కోడ్‌తో కూడిన ఫ్యామిలీ కార్డును జారీ చేయాలని అధికారులకు సూచించారు. 25 రకాల సేవలతో పాటు పీ4 లాంటి అంశాలను అందులో చేర్చాలని తెలిపారు. ఆర్టీజీఎస్ వద్ద ఉన్న సమాచారాన్ని ప్రామాణికంగా తీసుకుని ఇతర ప్రభుత్వ శాఖలు వినియోగించుకోవాలని చెప్పారు. స్టాటిక్ డేటా, డైనమిక్ డేటా వివరాలను కూడా ఎప్పటికప్పుడు నమోదు చేసేలా చూడాలన్నారు. వాక్సినేషన్, ఆధార్, ఎఫ్‌బీఎంఎస్ ఐడీ, కుల ధృవీకరణ, పౌష్టికాహారం, రేషన్ కార్డు, స్కాలర్‌షిప్, పెన్షన్లు సహా వేర్వేరు ప్రభుత్వ పథకాలు, సేవలకు సంబంధించిన వివరాలన్నీ ఈ కార్డు ద్వారా ట్రాకింగ్ జరిగేలా చూడాలన్నారు. కేవలం పెన్షన్లు, రేషన్ వంటి పథకాల వివరాలకు మాత్రమే ఈ ఎఫ్‌బీఎంఎస్ వ్యవస్థను పరిమితం చేయొద్దని, పౌరులకు చెందిన అన్ని వివరాలనూ నమోదు చేసేలా ఈ కార్డు ఉండాలని ఆదేశించారు. సుపరిపాలనలో భాగంగా ఈ కార్డు ద్వారా అర్హులైన వారందరికీ పథకాలు అందించటంతో పాటు సులభంగా పౌర సేవలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కొన్ని పథకాలకు లబ్దిదారుల ఎంపికలో ఎదురవుతున్న సవాళ్లు కూడా ఈ వ్యవస్థ ద్వారా పరిష్కారం అవుతాయని స్పష్టం చేశారు.

## బాలీవుడ్ దిగ్గజ నటుడు

# ధర్మేంద్ర కన్నుమూత



**ముంబై:** బాలీవుడ్ ప్రముఖ నటుడు ధర్మేంద్ర (89) కన్నుమూశారు. కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన సోమవారం తుదిశ్వాస విడిచారు. ఇటీవల ఆయన ముంబైలోని బ్రీచ్ కాండీ ఆసుపత్రిలో చికిత్స కూడా తీసుకున్నారు. డిశ్చార్జ్ అయ్యాక ఇంట్లో వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు. 300కు పైగా చిత్రాల్లో నటించిన ఆయన యాక్షన్ కింగ్‌గా, బాలీవుడ్ హీ-మ్యాన్‌గా గుర్తింపు పొందారు.భారతీయ చిత్ర పరిశ్రమలో అత్యంత విజయవంతమైన నటులలో ధర్మేంద్ర ఒకరు. ఆరు దశాబ్దాలకు పైగా కెరీర్‌లో అనేక బ్లాక్‌బస్టర్ చిత్రాలు వచ్చాయి. ధర్మేంద్రకు ఇద్దరు భార్యలు కాగా, ఒకరు ప్రకాశ్ కౌర్, మరొకరు హేమమాలిని. ఆయనకు ఆరుగురు పిల్లలు ఉన్నారు.ఆయన సూపర్ హిట్ చిత్రాల్లో షోలే, ధరమ్ వీర్, సీతా ఔర్ గీతా, చుప్కే చుప్కే, గజబ్, దో దిశాయే, ఆంఖే, షికార్, ఆయా సావన్ ఝూమ్ కే, జీవన్ మృత్యు, మేరా గావ్ మేరా దేశ్, యాదోం కీ బారాత్ సహా మరెన్నో ఉన్నాయి. 1935 డిసెంబర్ 5వ తేదీన జన్మించిన ధర్మేంద్ర అసలు పేరు ధరమ్ సింగ్ డియోల్. సన్నీ డియోల్, బాబీ డియోల్, ఇషా డియోల్ ఆయన సంతానమే.

పతాకం న్యూస్
APTEL/25/A2082
PATHAKAM NEWS TELEGU DAILY తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

# విద్యుత్ బిల్లు 'ప్రైవేటు' కోసమే!

కేంద్ర ప్రభుత్వం 'విద్యుత్ చట్టం 2003'కు సవరణ చేయబోతున్నది. 'విద్యుత్ (సవరణ) బిల్లు 2025' పేరుతో ముసాయిదాను రాష్ట్ర ప్రభుత్వాలకు పంపింది. అలాగే వెబ్‌సైట్లో కూడా పెట్టి అభిప్రాయాలు కోరింది. ఈ బిల్లుపై రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు స్పందించిన దాఖలాలు లేవు. ఇంతకు ఆ బిల్లులో ఏముందో చూద్దాం. విద్యుత్ చట్టం 2003 సెక్షన్ 14, సెక్షన్ 42 లకు సవరణలు చేయ బోతున్నారు. ఈ సవరణ జరిగితే ఒకే ప్రాంతంలో విద్యుత్‌ను పంపిణీ చేయటానికి అనేక కంపెనీలకు లైసెన్సులిస్తారు. ఇప్పుడు మన రాష్ట్రంలో ఉమ్మడి కృష్ణ, ఉమ్మడి గుంటూరు, ఉమ్మడి ప్రకాశం జిల్లాలకు ఎ.పి.సి.పి.డి.సి.ఎల్, ఉమ్మడి నెల్లూరు నుండి రాయలసీమ వరకు ఎ.పి.ఎస్.పి. డి.సి.ఎల్, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లానుండి ఉత్తరాంధ్ర మొత్తం ఎ.పి.ఇ.పి.డి.సి.ఎల్ విద్యుత్‌ను పంపిణీ చేస్తున్నాయి. ఇవన్నీ ప్రభుత్వ రంగ సంస్థలే. ప్రైవేటు సంస్థలు లేవు. ఈ చట్ట సవరణ జరిగితే ఈ ప్రాంతాలలో విద్యుత్‌ను పంపిణీ చేయటానికి ప్రైవేటు సంస్థలకు కూడా లైసెన్సులిస్తారు. అయితే లైసెన్సుదారులు ఎవరికి వారు విడిగా లైన్లు వేయటం, ట్రాన్స్‌ఫారాలు, సబ్ స్టేషన్లు పెట్టకోవటం కుదరదు కాబట్టి, దీనికోసం మరో సవరణ చేస్తున్నారు. ఈ చట్ట సవరణ జరిగిన అనంతరం ఈ మౌలిక సదుపాయాలను ప్రభుత్వ సంస్థలు, ప్రైవేటు సంస్థలకు పంచి ఇవ్వాలి. అంటే ప్రభుత్వ రంగంలో నిర్మించిన ఈ మౌలిక సదుపాయాలను ఎలాంటి పెట్టుబడి పెట్టే పని లేకుండా ప్రైవేటు సంస్థలు వాడుకొని లాభాలు సంపాదించుకుంటాయి. ఈ మౌలిక సదుపాయాలు లక్షల కోట్ల రూపాయల ప్రజాధనంతో నిర్మించినవి. వీటిని ప్రైవేటు కంపెనీలకు కట్టబెట్టడానికే ఈ సవరణలను ప్రతిపాదించారు. దీనితోబాటుగా 1 మెగావాట్ (అంటే 1000 కిలో వాట్లు) కన్నా ఎక్కువ వాడే వినియోగదారుల నుండి ప్రభుత్వరంగ డిస్కంలను తప్పించి ప్రైవేటు రంగానికి కేటాయించే విధంగా మరో సవరణ ప్రతిపాదించారు. ఈ సవరణ జరిగితే అత్యధికంగా విద్యుత్ వాడే పరిశ్రమలు, విజయవాడ, విశాఖపట్నం లాంటి నగరాలు ప్రైవేటు కంపెనీల చేతులలోకి పోతాయి. అంటే బాగా ఆదాయం వచ్చే కనెక్షన్లు, ప్రాంతాలు ప్రైవేటు కంపెనీల చేతులలోకి పోతాయి. ఆదాయం అంతగా రానివి ప్రభుత్వ సంస్థలకు మిగులుతాయి. దీనితో ప్రభుత్వరంగ పంపిణీ సంస్థలు దివాలా తీసి వాటిని కూడా ప్రైవేటు సంస్థలకు అప్పగించవలసిన పరిస్థితి సృష్టించబడుతుంది. విద్యుత్ వినియోగదారులకు, విద్యుత్ పంపిణీ సంస్థలకు మధ్యవర్తిగా ఉండే లక్ష్యంగా విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్లను ఏర్పాటు చేశారు. అలాంటి రెగ్యులేటరీ కమిషన్‌కు విద్యుత్ మార్కెట్‌ను ప్రోత్సహించే అధికారం ఈ సవరణల ద్వారా ఇవ్వబోతున్నారు. అంటే ఇకమీదట రెగ్యులేటరీ కమిషన్ విద్యుత్ వినియోగదారుల ప్రయోజనాలకన్నా, మార్కెట్‌ను ప్రోత్సహించటానికే ఉపయోగ పడుతుంది. మార్కెట్‌ను ప్రోత్సహించటం అంటే విద్యుత్ ప్రైవేటు కంపెనీలను, వాటి ధన దాహాన్ని ప్రోత్సహించటమే. క్రాస్ సబ్సిడీలను రద్దు చేయటానికి మరో సవరణ ప్రతిపాదించారు. ఇది జరిగితే సాధారణ ప్రజానీకానికి విద్యుత్ చార్జీలు భారీగా పెరుగు తాయి. వ్యవసాయంతోబాటుగా చిన్న పరిశ్రమలు తీవ్రంగా దెబ్బతింటాయి. చేతివృత్తులవారు దెబ్బ తింటారు. నిరుద్యోగ సమస్య తీవ్రం అవుతుంది. మన రాష్ట్రంలోనే కాదు. దేశ వ్యాపితంగా ఇదే జరగబోతుంది. ఇలాంటివి అనేక సవరణలు ఉన్నాయి. విద్యుత్ పంపిణీ వ్యవస్థను ప్రైవేటు వారికి అప్పగించటం అనేది ఈ సవరణ బిల్లులో అత్యంత కీలక మైనది. ప్రైవేటు రంగం పని తీరు ఎలా ఉంటుందనడానికి ఒక ఉదాహరణ చెప్పుకుందాం. ఒరిస్సాలో 1999 లోనే విద్యుత్ పంపిణీని ప్రైవేటీకరించటం ప్రారంభించారు. ఒరిస్సాలో తుపాను సమయంలో పడిపోయిన స్థంభాలను పునరుద్ధరించటానికి అక్కడ పంపిణీ చేపట్టిన ప్రైవేటు సంస్థ విఫలమైంది. ఖర్చు ప్రభుత్వమే భరించాలని ప్రైవేటు సంస్థలు మొండికేశాయి. చివరకు ప్రభుత్వం పునరుద్ధ రించవలసి వచ్చింది. ఈ వివాదం మూలంగా కొన్ని ప్రాంతా లలో విద్యుత్‌ను పునరుద్ధరించటానికి దాదాపు నెల రోజులు పట్టింది. దానికి భిన్నంగా మన రాష్ట్రంలో గత అక్టోబరు చివరి వారంలో వచ్చిన మొంథా తుపానుకు దెబ్బతిన్న విద్యుత్ రంగాన్ని స్వల్ప వ్యవధిలో పునరుద్ధరించారు. విద్యుత్ పంపిణీ వ్యవస్థ ప్రభుత్వ రంగంలో ఉండటం వలననే ఇది సాధ్యపడింది. విద్యుత్ అనేది భారత రాజ్యాంగం లోని 7వ షెడ్యూల్‌లో ఉన్న ఉమ్మడి జాబితాలో 38వ అంశంగా ఉన్నది. ఉమ్మడి జాబితాలోని అంశాలపై కేంద్రం రాష్ట్రం సమ బాధ్యతలు కలిగి ఉంటాయి. అందువలన కేంద్రం ముసాయిదాని రూపొందించినా రాష్ట్రాల అభిప్రాయాలు అడగాలి. ఈ సవరణ బిల్లుపై అభిప్రాయాలు చెప్పమని రాష్ట్రాలను అడగలేదు. కేవలం రాష్ట్రాల వ్యాఖ్యలు మాత్రమే కోరింది. సీరియస్‌గా చర్చించి ఒక నిర్ణయానికి వచ్చి తెలియజేసేది అభిప్రాయం అవుతుంది. ప్రభుత్వ స్థాయిలో అయితే మంత్రివర్గ సమావేశంలోనో లేక అసెంబ్లీ సమావేశంలోనో చర్చించి అభిప్రాయాన్ని చెప్పవలసి ఉంటుంది. వ్యాఖ్య అనేది సీరియస్‌గా చేయాల్సిన అవసరంలేదు. ఇది దేశ సమాఖ్య వ్యవస్థను పరిహసించటమే అవుతుంది.

# సరుకుల సరఫరాలో రైల్వే రికార్డ్



**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** భారత ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న భారత రైల్వే సరుకు రవాణలో దూసుకుపోతోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26) ఏప్రిల్ నుంచి నవంబర్ 19 మధ్య కాలంలో ఏకంగా 100 కోట్ల (1 బిలియన్) టన్నుల సరుకు రవాణతో నూతన మైలురాయిని సాధించింది. రైల్వే మంత్రిత్వ శాఖ వివరాల ప్రకారం.. కేవలం తొమ్మిది నెలల్లోనే 102 కోట్ల టన్నుల సరకులను రవాణ జరిగింది. అత్యధికంగా బొగ్గు 50.5 కోట్ల టన్నుల సరఫరా నమోదయ్యింది. ఆర్థిక సంవత్సరం 2025-26లో నవంబర్ 19 నాటికే రైల్వేలు 1 బిలియన్ టన్నుల (100 కోట్ల టన్నులు) సరుకు రవాణా మార్కును అధిగమించడం విశేషం. గతేడాది రోజుకు 4.2 మిలియన్ టన్నులు (42 లక్షల టన్నులు) సరకు రవాణ నమోదు కాగా.. ఈ ఏడాదిలో సగటున రోజుకు 44 లక్షల టన్నుల సరకు రవాణ జరిగిందని.. రైల్వేల నిర్వహణ సామర్థ్యం పెరిగిందని ఆ మంత్రిత్వ శాఖ పేర్కొంది. గతేడాది ఏప్రిల్ నుంచి అక్టోబర్ వరకు 90.69 కోట్ల టన్నుల సరుకు రవాణా జరగగా, ఈ సంవత్సరం అదే కాలంలో 93.51 కోట్ల సరుకు రవాణ నమోదయ్యింది. ఇది ఆరోగ్యకరమైన వృద్ధిని సూచిస్తుందని రైల్వే మంత్రిత్వ శాఖ తెలిపింది. భారతదేశ మౌలిక సదుపాయాల వృద్ధిలో కీలక పాత్రను సిమెంట్ రవాణ సామర్థ్యాలను మరింత పెంచడానికి చర్యలు తీసుకున్నట్లు ఆ శాఖ పేర్కొంది. బల్క్ వస్తువుల రవాణాను రోడ్డు మార్గం నుండి రైలు మార్గానికి మార్చడం వల్ల కర్బన ఉద్గారాలు తగ్గడంతో పాటుగా అనేక వాణిజ్యేతర ప్రయోజనాలు ఉన్నాయని మంత్రిత్వ శాఖ తెలిపింది.

# నెల్లూరు మేయర్ స్రవంతిపై అవిశ్వాస తీర్మానం



**నెల్లూరు, పతాకం న్యూస్:** నెల్లూరు నగర పాలక సంస్థలో రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. మేయర్ స్రవంతిపై సొంత పార్టీ కార్పొరేటర్లే అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ మేరకు 40 మంది కార్పొరేటర్లు సోమవారం జాయింట్ కలెక్టర్ (జేసీ) వెంకటేశ్వర్లును కలిసి అవిశ్వాస తీర్మానం నోటీసును అందజేశారు. మేయర్ స్రవంతి, ఆమె భర్త నగర అభివృద్ధికి అడుగడుగునా ఆటంకాలు సృష్టిస్తున్నారని కార్పొరేటర్లు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. వారి అవినీతి, జోక్యం కారణంగా ఫైళ్లు ముందుకు కదలడం లేదని, తద్వారా ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయంపై మంత్రి నారాయణకు కూడా వారు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.నాలుగేళ్ల క్రితం జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో మొత్తం 54 డివిజన్లనూ వైసీపీ కైవసం చేసుకుంది. అయితే, ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో జిల్లాలో ఆ పార్టీ ఘోర పరాజయం పాలైంది. ఈ నేపథ్యంలో మేయర్ స్రవంతి తటస్థంగా వ్యవహరిస్తున్నారని, నగరాభివృద్ధిపై దృష్టి సారించడం లేదని కార్పొరేటర్ల నుంచి విమర్శలు వస్తున్నాయి. ఈ రాజకీయ పరిణామాలే తాజా అవిశ్వాసానికి దారితీసినట్లు తెలుస్తోంది. మంత్రికి ఫిర్యాదు చేసిన మరుసటి రోజే ఇంతమంది కార్పొరేటర్లు ఏకమై అవిశ్వాసానికి సిద్ధపడటం నగరంలో చర్చనీయాంశమైంది.

# రైవాడ జలాశయంలో చేప పిల్లలను వదలిన ఎమ్మెల్యే బండారు



**దేవరాపలల్లి, పతాకం న్యూస్:** అనకాపల్లి జిల్లా దేవరాపల్లి మండలం రైవాడ జలాశయంలో చేప పిల్లలు విడుదల చేసిన, మాడుగుల నియోజవర్గ ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి,అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని చేప పిల్లలను జలాశయంలో విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అధికారులు మరియు దేవరాపల్లి మండల కూటమి నాయకులు పాల్గొన్నారు

# మా పంచసూత్రాలు చూసి జగన్ ఏడుస్తున్నారు: మంత్రి అనగాని



**అమరావతి, పతాకం న్యూస్:** వైసీపీ అధినేత జగన్ కు కుట్రలు, కుతంత్రాలతో పాటు ఈర్ష్య, అసూయ కూడా పెరిగిపోతున్నాయని రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్ విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులు సంతోషంగా ఉండటాన్ని ఆయన జీర్ణించుకోలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం రైతుల సాధికారత కోసం 'పంచసూత్రాలు' అమలు చేస్తుంటే, వారి మంచిని చూడలేక జగన్ ఏడుస్తున్నారని ఆయన మండిపడ్డారు. జగన్ పాలనలో రైతులకు అండగా నిలిచిన దాఖలాలు లేవని, వారిని ఆత్మహత్యల వైపు నెట్టారని ఆరోపించారు. రైతుల ఆత్మహత్యలే ఆయన పాలనకు నిదర్శనమని అన్నారు.

ప్రస్తుత ప్రభుత్వం అమలు చేస్తున్న పంచసూత్రాల ద్వారా రైతులను ఆర్థికంగా బలోపేతం చేస్తామని అనగాని భరోసా ఇచ్చారు. రైతులు తాము పండించిన ఉత్పత్తులతో ప్రపంచ మార్కెట్‌లో పోటీ పడే స్థాయికి ఎదుగుతారని ధీమా వ్యక్తం చేశారు. రైతుల భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చిదిద్దుతుంటే, జగన్ ఓర్వలేకే విమర్శలు చేస్తున్నారని వ్యాఖ్యానించారు.

# 50 శాతం రిజర్వేషన్ల పరిమితిపై యనమల కీలక వ్యాఖ్యలు



**అమరావతి, పతాకం న్యూస్:** రిజర్వేషన్లు 50 శాతం పరిమితికి మించరాదని సుప్రీంకోర్టు స్పష్టం చేసిన నేపథ్యంలో, బలహీన వర్గాలకు మేలు జరగాలంటే రాజ్యాంగ సవరణ ఒక్కటే మార్గమని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు అభిప్రాయపడ్డారు. రాజ్యాంగ సవరణ జరిగినప్పుడే దేశంలో నిజమైన సామాజిక న్యాయం సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ఈ దిశగా చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరాల్సిందిగా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు యనమల విజ్ఞప్తి చేశారు. సమాజంలో అసమానతలను రూపుమాపడంలో ప్రభుత్వాల పాత్ర కీలకమని ఆయన గుర్తుచేశారు. ముఖ్యంగా విద్య, వైద్య రంగాలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం ద్వారానే ఇది సాధ్యపడుతుందని సూచించారు. ఈ రెండు రంగాలను బలోపేతం చేయడం వల్ల మానవ వనరులు అభివృద్ధి చెందుతాయని, తద్వారా ప్రజల మధ్య ఆర్థిక, విద్య, ఆరోగ్యపరమైన అంతరాలు తగ్గుముఖం పడతాయని యనమల వివరించారు. బలహీన వర్గాల అభ్యున్నతి దిశగా ప్రభుత్వాలు ఈ అంశాలపై దృష్టి సారించాలని ఆయన కోరారు.

# వైసీపీ ప్రచార విభాగం ఆధ్వర్యంలో గాజువాకలో కోటి సంతకాల సేకరణ



**గాజువాక, పతాకం న్యూస్:** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార విభాగం విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు జీలకర్ర నాగేంద్ర ఆధ్వర్యంలో గాజువాక నియోజకవర్గం 72వ వార్డు పాత గాజువాక చైతన్య నగర్లో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసన మండలి సభ్యురాలు వరుదు కళ్యాణి , గాజువాక నియోజకవర్గం పరిశీలకులు తైనాల విజయకుమార్ , గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పల్లా చిన్నతల్లి, మంత్రి శంకర్ నారాయణ, బొడ్డ గోవింద్, గొందేసి శ్రీనివాస రెడ్డి, గొందేసి వెంకటరమణ రెడ్డి, కర్రి ప్రసాద్, పరిధల శ్రీనివాస, అమ్మిరాజు, దాడి సంతోష్, ఫణి దీప్తి, చక్రి, ఇప్పిలి గణేష్, ముగిడి క్రిష్ణ, వాడపల్లి వెంకట్, కిలారి హర్ష, పైలా వంశీ తదితరులు పాల్గొన్నారు.

## సీలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడిని సత్కరించిన నాయకులు

**జీకే వీధి, పతాకం న్యూస్:** అల్లూరి జిల్లా జీకేవీధి మండలం లోని సీలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి డిప్యూటేషన్ పై వచ్చిన వైద్యుడు పసుపులేటి నారాయణరావుని స్థానిక నాయకులు సోమవారం ఘనంగా సత్కరించారు. కలెక్టర్ దినేష్ కుమార్, డిఎంహెచ్వో డాక్టర్ డి. కృష్ణ మూర్తి నాయక్ స్థానికుల అభ్యర్థనను మన్నించి డిప్యూటేషన్ పై వైద్యుల్ని నియమించిన సంగతి తెలిసిందే. స్థానిక వై.యస్.ఆర్.సీ.పీ. - ఏ.యస్.ఆర్ జిల్లా పాడేరు యస్.సి. సెల్ మహిళా అధ్యక్షురాలు డికోల్లు స్వర్ణ లత, స్తానిక పంచాయతీ పార్టీ అధ్యక్షుడు పేలూరి సత్యనారాయణ, నల్ల వెంకట్రావ్, టైలర్ రాజు సిబ్బంది పాల్గొని వైద్యుడిని శాలువ తో సత్కరించి అభినందనలు తెలిపారు.

# గిరిజనులకు మెరుగైన వైద్య సేవలందించాలి: ఎమ్మెల్యే మత్స్యలింగం



**అరకులోయ, పతాకం న్యూస్:** గిరిజన ప్రాంతాల ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలని అరకు శాసనసభ్యులు రేగం మత్స్యలింగం కోరారు. సోమవారం వైజాగ్ కింగ్ జార్జి ఆసుపత్రి (కేజీహెచ్)లో చికిత్స పొందుతున్న గిరిజన రోగులను అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం స్వయంగా పరామర్శించారు. వివిధ వ్యాధులతో బాధపడుతూ చికిత్స తీసుకుంటున్న రోగుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులతో ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఇటీవల గిరిజన ప్రాంతాల్లో ఊపిరితిత్తుల సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో వీరికి తక్షణమే నాణ్యమైన వైద్యం అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వైద్యులను ఆదేశించారు. చికిత్స పొందుతున్న వారిలో డుంబ్రిగూడ మండలం కోసంగి గ్రామానికి చెందిన కడుతూరి మణితేజ్ తదితరులు ఉన్నారు. అనంతరం కేజీహెచ్ ఎస్టీ సెల్‌ను వార్డ్ లో సందర్శించిన ఎమ్మెల్యే, గిరిజన రోగులకు అత్యుత్తమ వైద్య సౌకర్యాలు కల్పించే దిశగా నిరంతరం కృషి చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్శనలో ఎస్టీ సెల్ డాక్టర్ సంపత్, ఇతర వైద్యులు, ఎస్టీ సెల్ స్టాఫ్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలం కనిపిస్తే చాలు.. ఆక్రమిస్తున్న అక్రమార్కులు



**పెందుర్తి, కూర్మన్నపాలెం, పతాకం న్యూస్:** ప్రభుత్వ స్థలాం కనిపిస్తే చాలు అక్రమార్కులు వాలిపోతున్నారు. దర్జాగా ఆక్రమణలకు తెగబడుతున్నారు. తప్పుడు పత్రాలను సృష్టించి మరీ యథేచ్ఛగా పక్కా నిర్మాణాలు చేపడుతున్నారు. రెవెన్యూ అధికారులు తొలగించినా మళ్లీ అదేచోట నిర్మాణాలు సాగిస్తున్నారు. పెందుర్తి, గాజువాక మండలాల పరిధిలో ఇటీవల ఈ అక్రమాలకు అడ్డు లేకుండా పోతోంది. పెందుర్తి ఆదిత్యనగర్ సమీపంలో వేర్వేరు సర్వే నంబర్లలో 20 ఎకరాల గెడ్డ పోరంబోకు ప్రభుత్వ భూమి ఉంది.. సమీప భూముల్లో లేఅవుట్‌లు వెలియడంతో ఇళ్ల నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయి. దీంతో ఇక్కడి స్థలాల విలువ కోట్లకు చేరింది. ఈ క్రమంలో పది ఎకరాల గెడ్డ పోరంబోకు భూమిపై ఆక్రమణదారుల కన్ను పడింది. ఇక్కడ గజం స్థలం రూ.40 వేలు పలుకుతోంది. దీంతో కొంతమంది సిండెకేట్‌గా మారి ఈ భూమిని కొట్టేసేందుకు పక్కా స్కెచ్ వేశారు. ప్రభుత్వ భూమిని ఆనుకుని ఉన్న జిరాయితీ సర్వే నంబరుతో తప్పుడు పత్రాలు సృష్టించి ఆక్రమణలకు తెరతీశారు. ఆయా స్థలాల్లో పక్కా నిర్మాణాలు చేపట్టారు. ప్లాట్లుగా విభజించి మరీ విక్రయాలు చేసేశారు. ఫిర్యాదుల మేరకు స్పందించిన రెవెన్యూ అధికారులు ఆక్రమణలను తొలగించినా, మళ్లీ తాజాగా నిర్మాణాలు చేపడుతున్నారు. దీనివెనుక రెవెన్యూ కింది స్థాయి సిబ్బంది, కొంతమంది అధికార పార్టీ నేతల సహకారం ఉందనే ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే సుమారు పది ఎకరాల ప్రభుత్వ స్థలం అన్యాక్రాంతమైపోయిందని సమాచారం. తాజాగా ఇక్కడి స్థలాన్ని ఆక్రమించి వరుసగా నిర్మాణాలకు సిద్ధపడిన వైనంపై అధికారులకు ఫిర్యాదు అందింది.

## డిసెంబర్ 1న జరిగే హిందూ మహాసమ్మేళనం సభ నిర్వహణ కోసం ఎస్సైకి వినతిపత్రం



**కోటవురట్ల, పతాకం న్యూస్:** అనకాపల్లి జిల్లా కోట కోటవురట్ల మండలంలో హిందూ మహా సమ్మేళనం నిర్వహించనున్నారు. కార్యక్రమం నిర్వహణకు అనుమతి కోసం ఎస్సై కి వినతిపత్రం అందించామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమానికి వారం రోజులు మాత్రమే సమయం ఉంది, అందుకని కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసుకున్నాము, ఎవరికి ఏ బాధ్యత ఇవ్వాలి అన్నదానిమీద మాట్లాడుకున్నాము, బాధ్యతలు నిర్ణయించడం జరిగింది. కార్యక్రమానికి కావలసిన వస్తువులు, సామాగ్రి అన్ని కూడా ఏర్పాటు చేయడానికి మాట్లాడుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నక్కా సత్యనారాయణ, ఛత్రపతి శివాజీ హిందూ సేన అధ్యక్షులు వేగి శివాజీ,ఉపాధ్యక్షులు శ్రీదరాల తేజ,కార్యదర్శి సింగంపల్లి స్వామి నాయుడు, సభ్యులు మళ్ళా రమణ బాబు, కేతవరపు రమేష్, లోవరాజు,సత్తిబాబు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

**అనకాపల్లి, పతాకం న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చొరవతో పేదల ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తున్నారని అనకాపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ భీమరశెట్టి రామకృష్ణ (రాంకీ) అన్నారు. అనకాపల్లి పట్టణంలోని స్థానిక జనసేన పార్టీ కార్యాలయం లో ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ఆదేశాల మేరకు అనకాపల్లి నియోజకవర్గ, కసింకోట మండలంలో 5 మంది లబ్ధిదారులకు గాను రూ. 3,09,427 సీఎం సహాయ నిధి చెక్కులను జనసేన పార్టీ అనకాపల్లి ఇంచార్జ్ భీమరశెట్టి రామకృష్ణ (రాంకీ) లబ్ధిదారుల ఇండ్ల వద్దకు వెళ్లి స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మంది ఆపరేషన్లు చేయించుకోలేని నిరుపేదలకు, ఖరీదైన వైద్యం పొందలేని రోగులకు కొండంత అండగా, అనారోగ్యంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పేదలను ఆదుకోవడం కోసమే సీఎం సహాయ నిధి అని అన్నారు. ఈ 16 నెలల కాలంలో అనకాపల్లి నియోజకవర్గంలో వందల మందికి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు.

## టీడీపీ పార్టీ ఉంటేనే మనకు గుర్తింపు: అనిత



**నక్కపల్లి, పతాకం న్యూస్:** తెలుగుదేశం పార్టీ ఉంటేనే నాయకులుగా మనలాంటి వారికి గుర్తింపు ఉంటుందని, అధికారం చేతికి వచ్చిందన్న నిర్లక్ష్యం ఎవరిలోనూ ఉండకూడదని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం సారిపల్లిపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో పాయకరావుపేట నియోజకవర్గ టీడీపీ కమిటీల ప్రమాణస్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. కార్యక్రమం ప్రారంభంలో జిల్లా అధ్యక్షుడు తాతయ్య బాబుతో కలిసి మంత్రి అనిత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి, నూతన కమిటీల సభ్యులతో ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. “గత ప్రభుత్వ పాలనలో ఎన్నో అవమానాలు, కష్టాలు ఎదుర్కొన్న కార్యకర్తల సమష్టి కృషితోనే నేడు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. కష్టపడి పనిచేసే వారికే పార్టీలో ప్రాధాన్యత ఉంటుంది. పదవులను అలంకరణగా కాకుండా బాధ్యతగా భావించాలి” అని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇదే స్ఫూర్తితో పనిచేసి కూటమి అభ్యర్థుల విజయం కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. త్వరలోనే నర్సీపట్నం అడ్డు రోడ్డు అభివృద్ధి పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. రానున్న ఎన్నికల నాటికి నియోజకవర్గంలో ప్రతి కుటుంబానికి ఉద్యోగం కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

## నర్సీపట్నం డివిజన్ కార్యాలయం ఎదుట వీఆర్ఏల నిరసన



**నర్సీపట్నం, పతాకం న్యూస్:** వీఆర్ఏల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నర్సీపట్నం రెవెన్యూ డివిజన్ కార్యాలయం ఎదుట వీఆర్ఏలు ఆందోళన నిర్వహించారు. అనంతరం డివిజన్ అధికారులకు తమ డిమాండ్లను వివరించే వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకుడు ఈరెల్లి చిరంజీవి మాట్లాడుతూ వీఆర్ఏలకు ఫే స్కేల్ ప్రకారం జీతాలు పెంచాలని, అర్హులైన వారికి వీఆర్వో మరియు రికార్డ్ అసిస్టెంట్ ప్రమోషన్లు ఇవ్వాలని, నామినీగా పనిచేస్తున్న వారిని విధివంతంగా వీఆర్వోలుగా నియమించాలని కోరారు. నైట్ వాచ్‌మెన్, అటెండర్ల కోటాను 20 శాతం నుండి 70 శాతానికి పెంచాలని, రిజర్వ్ పేరుతో వీఆర్ఏలను ఒక గ్రామం నుండి మరో గ్రామానికి తరలించే విధానాన్ని నిలిపివేయాలని, కార్యాలయాల్లో అక్రమంగా నైట్ వాచ్‌మెన్, అటెండర్ల పనులు వేయడాన్ని వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా భారీ నిరసనలు చేపట్టేందుకు సిఐటియు సిద్ధంగా ఉందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏల సంఘం నాయకులు ఈశ్వరరావు, నూకరాజు, లక్ష్మణ్‌తో పాటు వివిధ మండలాల వీఆర్ఏలు పాల్గొన్నారు.

## లంకెలపాలెం హైస్కూల్లో రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలు



**పరవాడ, పతాకం న్యూస్:** గ్రేటర్ విశాఖ, 79వ వార్డు పరిధి లంకెలపాలెం జిల్లాపరిషత్ హైస్కూల్లో ఈనెల 28, 29, 30 తేదీలలో రాష్ట్రస్థాయి ఖోఖో బాల బాలికల ఛాంపియ న్షిప్ పోటీలు నిర్వహించబడతాయి. ఈ పోటీలకు గాను క్రీడాకారులు ఆడు ఆటస్థలం పనులను సోమవారం స్థానిక కార్పొరేటర్ రౌతుశ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీలను లంకెలపాలెం జిల్లాపరిషత్ హైస్కూల్లో నిర్వహించడం చాలా సంతోషమని, ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందిస్తున్న లారస్ ల్యాబ్స్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రతి పౌరుడు చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలి



**చింతపల్లి, పతాకం న్యూస్:** అల్లూరి జిల్లా చింతపల్లి మండలం ప్రధమ శ్రేణి జ్యుడీషియల్ జడ్జి డి భరణి చేతుల మీదుగా పారా లీగల్ వాలంటీర్లుగా శిక్షణ పొందిన పనసల చిట్టిబాబు, కవడం కృష్ణ చింతపల్లి కోర్టు పరిధిలో పారా లీగల్ ఐడెంటి కార్డులు జిల్లా కోర్టు జడ్జి చేతుల మీదుగా పంపిణీ చేశారు పనసల చిట్టిబాబుఆయనమాట్లాడుతూ చింతపల్లి జికె వీధి, కొయ్యూరు మండలాల్లో స్వచ్ఛందంగా సర్వీస్ అందించుటకు ఫారా లీగల్ వాలంటీర్లుగా ప్రజలకు, ప్రభుత్వానికి వారదులుగా పనిచేయాలన్నారు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియజేయాలన్నారు న్యాయ విజ్ఞాన సదస్సులు స్కూళ్లలోకాలేజీలలోయువతీ యువకులకు డ్వాక్రా డ్వాక్రా సంఘాలకు చట్టాల గురించిఅవగాహన సదస్సులు కల్పించాలని అన్నారు, పారా లీగల్ వాలంటీర్లు ఏ విధమైన గౌరవ వేతనముఉండవని స్వచ్ఛందంగా పనిచేయటానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ అవకాశాలు కల్పించాలని ఆయనతెలిపారు. డిసెంబర్ 13 తేదీల్లో లోక్ అదాలత్ చింతపల్లి ప్రథమ శ్రేణి జ్యుడీషియల్ కోర్టులో నిర్వహిస్తున్నామని పారా లీగల్ ద్వారా ప్రజలకు సమాచారం అందించాలని చింతపల్లి ప్రధమ శ్రేణి జ్యుడీషియల్ జడ్జి డి భరణి తెలిపారు.

## జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన జి సమురా-హోసన్న హైస్కూల్ గిరిజన బాలుడు




**అడ్డతీగెల, పతాకం న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ అడ్డతీగల మండలం వేటమామిడి గ్రామంలోని హోసన్న హై స్కూల్ విద్యార్థులు ఈనెల 19 నుండి 21 వరకు మదనపల్లిలో జరిగిన అండర్-14 రాష్ట్రస్థాయి పుట్‌బాల్ పోటీల్లో నుండి నేషనల్ కు ఎంపిక కావడం ద్వారా పాఠశాలకు, ఈ ప్రాంతానికి ఎంతో కీర్తి ప్రతిష్టలు గౌరవం తీసుకువచ్చారు . ఈ రాష్ట్ర స్థాయి పోటీలకు హోసన్నా హై స్కూల్ నుండి ఐదు గురు విద్యార్థులు వారి పేర్లు నరసయ్య,జాప్ తేజ, జగ్ బంద్,సమురా మరియు ఒక బాలిక అంజలి ఎంపిక కావడం పాఠశాల క్రీడా అభివృద్ధికి నిదర్శనం. పిల్లలకు ఫుట్బాల్ శిక్షణలో పిఇటి సుందరం చూపిన ప్రత్యేక శ్రద్ధ, క్రమశిక్షణ, అంకిత భావం ఈ విజయానికి ముఖ్య కారణమని పాఠశాల ప్రతినిధులు పేర్కొన్నారు.పిల్లల ప్రతిభను వెలికి తీసేందుకు స్కూల్ మేనేజ్మెంట్ అందించిన ప్రోత్సాహం మద్దతు కూడా ప్రశంసనీయమైంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మృదుహాసినీ, డీన్ శ్రీధన సందీప్, డైరెక్టర్ డేనియల్ సందీప్ విజేతలకు అభినందించి జాతీయస్థాయిలో మరింత మెరుగైన ప్రదర్శన చేయాలని ప్రోత్సహించారు. హెూసన్నా హై స్కూల్ తరఫున జి సము రా నేషనల్ స్థాయిలో విజయం సాధించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నామన్నారు.

## కసింకోట మండల అధ్యక్షులు గింతినను కలిసిన శివ గణేష్



**అడ్డతీగెల, పతాకం న్యూస్:** కశింకోట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొంతిన శ్రీనివాసరావు ను సోమవారం మండల టీడీపీ డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు కోనేటి శివ గణేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు శివ ను సాలువతో తో సత్కరించి అభినందనలు తెలియజేశారు. టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాసరావు మాట్లాడుతూ మండలంలో ప్రజలకు వైద్య పరంగా కావలసిన అన్ని సేవలు అందించే విధంగా కృషి చేసి ప్రజల్లో పార్టీకి, పార్టీ పెద్దలకు ఇంకా మంచి పేరు వచ్చే విధంగా పనిచేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షులు ఉగ్గిని నాయుడుబాబు, మండల ఐ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జెర్రిపోతుల నూకునాయుడు, మండల తెలుగు యువత ఉపాధ్యక్షులు మజ్జి శ్రీకర్, జనసేన పార్టీ నాయకులు గొంతిన ఈశ్వరరావు, గొంతిన గంగాధర్, పరవాడ చిన్నరమణ, పాల సంఘం అధ్యక్షులు కసిరెడ్డి కన్నయ్య, టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు మజ్జి ప్రసాద్, కొటారు సంతోష్ ప్రసాద్, సియాద్రి చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## నర్సీపట్నం వ్యవసాయ మార్కెట్ యార్డులో ఆర్వో ప్లాంట్ ప్రారంభం

**నర్సీపట్నం, పతాకం న్యూస్:** నర్సీపట్నం మున్సిపాలిటీ పెదబొడ్డేపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో ఆర్వో ప్లాంట్ ను సోమవారం వినియోగంలోకి తీసుకువచ్చారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెలగా వెంకటకృష్ణారావు రూ.30 వేల సొంత నిధులతో ఏర్పాటుచేసిన ఈ ఆర్వో ప్లాంట్‌ను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ ఛైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ మాట్లాడుతూ, “గతంలో ప్లాంట్ ఉన్నప్పటికీ మరమ్మత్తుల అవసరం కారణంగా ఉపయోగంలో లేకపోయింది. డైరెక్టర్ కృష్ణారావు స్వచ్ఛందంగా తన సొంత నిధులతో దీనిని పునరుద్ధరించి స్వచ్ఛమైన తాగునీటిని అందించేలా చర్యలు తీసుకోవడం అభినందనీయం” అని చెప్పారు.

# ధాన్యం రైతులకు తుపాను దడ



**గుంటూరు, పతాకం న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారి తుపానుగా రూపాంతరం చెందితే పైర్లకు ముప్పు ఏర్పడనుంది. తుపానుతో వరితో పాటు పత్తి, మిర్చి, ఇతర పంటలన్నీ దెబ్బతినే ప్రమాదం నెలకొంది.ప్రధానంగా జిల్లాలో వరికోతలు ప్రారంభం అయ్యాయి. కృష్ణాపశ్చిమ డెల్టా పరిధిలో వరికోతలు ప్రారంభం నేపథ్యంలో భారీ వర్షాలు కురిస్తే పరిస్థితి ఏమటని రైతులు ఆందోళన చెరదుతున్నారు.వాయుగుండం తుపానుగా మారితే ఈనెల 27 నుంచి డిసెంబరు 2 వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. సోమవారం నుంచి చెదురుమదురు వర్షాలు కురిసే అవకాశం ఉందని కూడా వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. గత వారం రోజులుగా డెల్టా ప్రాంతంలో వరి కోతలు సాగుతున్నాయి. యంత్రాల ద్వారా నూర్పిడి చేస్తున్న అన్నదాతలు ధాన్యంలో తేమ శాతం తగ్గించుకునేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ప్రధానంగా 17 శాతం కంటే ఎక్కువ తేమ ఉంటే కొనుగోలు కేంద్రాల్లో తిరస్కరిస్తున్నారు. వరికోతలను యంత్రాల ద్వారా చేసి వెంటనే నూర్పిడి చేయడం వల్ల తేమ శాతం అధికంగా ఉంటోంది. మిషన్ల ద్వారా ధాన్యం నూర్పిడి చేసి కొనుగోలు కేంద్రాలకు తీసుకువెళ్తే అక్కడి అధికారులు, మిల్లర్లు విధిస్తున్న ఆంక్షలు రైతులను ఇబ్బంది పెడుతున్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో తేమ శాతం 28 వరకు ఉంటుందని మిల్లర్లు చెబుతున్నారు. దీంతో రైతులు ధాన్యం ఆరబెట్టుకుని తీసుకురావాలని అధికారులు తెలిపారు. ధాన్యం ఆరబెట్టుకునేందుకు తగిన వసతులు లేవని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తగిన స్థలాలు లేక ప్రధానంగా రోడ్డుపై పోయాల్సి వస్తుందని పలువురు రైతులు తెలిపారు. ఈ నేపథ్యంలో వర్షాలు కురిసి ధాన్యం తడిస్తే రంగు మారి మొలకలు వచ్చి పూర్తిగా నష్టపోయే ప్రమాదం ఉంది. జిల్లాలో ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో 1.55 లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారు. దాదాపు 3.50 లక్షల టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేశారు. ప్రస్తుతం కొనుగోలు మందగమనంగా జరుగుతోంది. జిల్లాలో 209 రైతు సేవా కేంద్రాల పరిధిలో 47 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినా ఇంకా పూర్తి స్థాయిలో లావాదేవీలు ప్రారంభం కాలేదు. మరో వైపు తీయడానికి సిద్ధంగా ఉన్న పత్తి నేలరాలిపోయే అవకాశం ఉంది. పూత, పిందే రాలిపోయే పరిస్థితులు ఉన్నాయి. ఎదుగుదల దశలో ఉన్న మిర్చి పైర్లు దెబ్బతినే ప్రమాదం ఉంది. ఇదిలా ఉండగా రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకునేందుకు టార్పాలిన్ పట్టాలు కావాలని అధికారులను కోరుతున్నారు. అయితే రైతులకు అవసరమైన పట్టాలు అందుబాటులో లేవు. ఇటీవల జిల్లాకలెక్టర్ డెల్టా ప్రాంతంలో పర్యటించినప్పుడు రైతులు ఈ విషయాన్ని ఆమె దృష్టికి తీసుకువచ్చారు. జిల్లాలో తక్షణం 2 వేల టార్పాలిన్ పట్టాలు అవసరం అని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే పౌరసరఫరాల శాఖ వద్ద దాదాపు 400 వరకు ఉన్నాయి. మరో 1600 పట్టాలు కొనుగోలు చేయాల్సి ఉందని అధికార వర్గాలు తెలిపాయి.

# ఘనంగా ముగిసిన జాతీయ సాంస్కృతిక ఉత్సవాలు



**విజయవాడ, పతాకం న్యూస్:** మల్లె తీగ సాహిత్య సేవా సంస్థ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించిన జాతీయ సాంస్కృతిక ఉత్సవాలు రాత్రి ఘనంగా ముగిసాయి. జిల్లా కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మీ షా ముగింపు సభకు ముఖ్య అతిథిగా హాజరై రచయితలు, కార్టూనిస్ట్ లు, కవులు, గాయకులు పలువురిని కలెక్టర్ సత్కరించారు. ఈ సందర్భంగా తెలుగు భాషా పండితులు, సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతి రావు ( బాషా ప్రవీణ) ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు కలిమి శ్రీ (మల్లె తీగ), సీనియర్ జర్నలిస్ట్ యేమినేని వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సమగ్ర శిక్షణ అన్ని కేటగిరిల సిబ్బంది ధర్నా




**రోలుగుంట, పతాకం న్యూస్:** అనకాపల్లి జిల్లా ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్షా కాంట్రాక్ట్ & ఔట్సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ నుండి జిల్లా కలెక్టర్ కు డిమాండ్ పత్రం రాయడం జరిగింది. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం నిరసన కార్యక్రమాల నిర్వహణ గురించి ధర్నా చేయడం జరుగుతుంది. వీరి ప్రధాన డిమాండ్లు,సమగ్ర శిక్షాలోని అన్ని కేటగిరీలకు హెచ్.ఆర్ పాలసీ తక్షణం అమలు చేయాలి.అన్ని కేటగిరీలకు మినిమం టైంస్కేల్ అమలుచేయాలి.ఈపీఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యుటీ, హెల్త్ బెనిఫిట్స్, మెడికల్ లీవులు, చైల్డ్ కేర్ లీవులు అందించాలి. రిటైర్మెంట్ వయస్సును 62 ఏళ్లకు పెంచాలి.గతంలో జరిగిన సమ్మె ఒప్పందాలను పూర్తిగా అమలు చేయాలి.సమగ్ర శిక్షాలోని ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి. ఈ యొక్క డిమాండ్లపై ప్రభుత్వం స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు.

# ఖాళీ బిందెలతో గిరిజన మహిళల నిరసన



**మాడుగుల, పతాకం న్యూస్:** అనకాపల్లి జిల్లా మాడుగుల మండలం లో త్రాగునీటి కొరతతో అల్లాడుతున్న లక్ష్మీపేట గిరిజన గ్రామ మహిళలు సోమవారం ఖాళీ బిందెలతో బిక్షాటన నిర్వహించి తీవ్ర నిరసన తెలిపారు. ఇంటింటి కొళాయి ఏర్పాటు చేయాలి అంటూ గ్రామంలోని రోడ్లపై ప్రదర్శన నిర్వహించారు.తాటిపర్తి పంచాయతీకి చెందిన ఈ గిరిజన గ్రామంలో 15 కుటుంబాలు నివసిస్తున్నాయి. గత ఒక నెల రోజులుగా గ్రామంలోని ఏకైక బోరు నీటి సరఫరా పూర్తిగా ఆగిపోవడంతో మహిళలు,పిల్లలు,పశువులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.గ్రామస్తులు సొంత డబ్బులతో బోరు రిపేర్లు చేయిస్తున్నా పరిస్థితి మారడం లేదు.2023-24 ఆర్థిక సంవత్సరంలో అధికారులు జల్ జీవన్ మిషన్ కింద ఇంటింటి కొళాయిలు ఏర్పాటు చేస్తామని రిగ్‌తో బోరు తవ్వారు. కానీ మూడేళ్లు గడుస్తున్నా ఇప్పటివరకు పైపులు వెయ్యలేదు,మోటార్లు అమర్చలేదు.పాఠశాల వద్ద ఉన్న మోటారును,పక్కనే ఉన్న పామాయిల్ తోట మోటారు నీటిని ఉపయోగిస్తూ గిరిజనులు కాలం వెళ్లదీస్తున్నారు.ఇలాగే మంచినీటి కొరత కొనసాగితే తమ పరిస్థితి ఇంకా దిగజారుతుందని గిరిజనులు ఆవేదన చెందుతున్నారు.ఈ నిరసన కార్యక్రమానికి మద్దతుగా ఆదివాసి గిరిజన సంఘం,ఐదవ షెడ్యూల్ సాధన కమిటీ జిల్లా కార్యదర్శి ఇరట నరసింహమూర్తి మాట్లాడుతూ తక్షణమే బోరు రిపేరు చేసి,త్రాగునీరు సరఫరా చేయాలని,ఇంటింటి కొళాయిలు ఏర్పాటు చెయ్యాలని లేనిపక్షంలో ఖాళీ బిందెలతో మాడుగుల ఎంపీడీఓ కార్యాలయం ముట్టడికి గ్రామస్తులంతా వస్తామని హెచ్చరించారు.

# పాత బ్యాంకు ఖాతాల్లో రూ.78వేల కోట్లు - మీ వాళ్ల డబ్బుంటే ఇలా తెలుసుకోవచ్చు!




**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** బ్యాంకుల్లో వేల కోట్ల రూపాయల ఎవరూ క్లైమ్ చేయని డిపాజిట్లు ఉన్నాయని కేంద్రం వెల్లడించింది. ఈ నేపథ్యంలో మీవి లేదా మీకు సంబంధించిన వ్యక్తుల అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లు ఉన్నాయో? లేదో? చెక్ చేసుకోవాలంటూ ఆర్‌బీఐ మెసేజ్‌లు పంపిస్తోంది. అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లను ఎలా, ఆన్‌లైన్‌లో ఎక్కడ చెక్‌చేసుకోవాలో తెలుసుకుందామా! దేశంలో అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లు విపరీతంగా పెరిగిపోతున్నట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. 2023 మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో, ఎవరూ క్లెయిమ్ చేయని డిపాజిట్లు వార్షిక ప్రాతిపదికన 28 శాతం పెరిగి రూ.42,270 కోట్లకు చేరింది. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో మూలుగుతున్న నిధులు రూ.36,185 కోట్లు కాగా, ప్రైవేటు రంగ బ్యాంకుల వద్ద రూ.6,087 కోట్ల డిపాజిట్లు ఉన్నాయి. ఇదిలా ఉండగా క్లెయిమ్ చేయని డిపాజిట్లు మార్చి 2024 నాటికి రూ.78,213 కోట్లకు చేరినట్లు తెలుస్తోంది. ఇలాంటి డిపాజిట్ల వివరాలను సాధారణ ప్రజలు తెలుసుకోవడం కోసం, ఆర్‌బీఐ ప్రత్యేకంగా ఉద్గమ్ పేరిట ఒక కేంద్రీకృత వెబ్‌పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. దీంతో ఎవరైనా సరే తమ లేదా, కుటుంబ సభ్యుల పేరిట గతంలో ఉన్న, ఇప్పటికీ క్లెయిమ్ చేసుకోని డిపాజిట్లు గురించి తెలుసుకోవచ్చు.

# తేజాస్ యుద్ధ విమానం కూలిన ఘటనపై హెచ్ఏఎల్ ప్రకటన

**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** తేజాస్ యుద్ధ విమానం కూలిన ఘటనపై తయారీ సంస్థ హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్) సోమవారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఇది అసాధారణ పరిస్థితుల వలన సంభవించిన ఒక వివిక్త సంఘటన అని పేర్కొంది. ఇతర వివరాలను వెల్లడించనలేదు. గత శుక్రవారం దుబాయ్ ఎయిర్‌షోలో వైమానిక ప్రదర్శన జరుగుతుండగా తేజాస్ యుద్ధ విమానం కూలిపోయన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో పైలెట్ మరణించినట్లు భారత వైమానిక దళం ప్రకటించింది. ఈ ఘటనపై విచారణ కోసం కమిటీని ఏర్పాటు చేస్తామని వెల్లడించింది. ప్రభుత్వ సంస్థ హిందుస్థాన్ ఏరోనాటిక్స్ తయారు చేసిన ఈ విమానం, జనరల్ ఎలక్ట్రిక్ (జెడ్ఇఎన్) ఇంజన్‌లతో పనిచేస్తుంది. రెండు సంస్థలు కూడా దర్యాప్తుకు సహకరిస్తామని ప్రకటించాయి



# జాగృతి సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం



**పరవాడ, పతాకం న్యూస్:** డూయింగ్ బిజినెస్ ఇన్ రూరల్ ఇండియా అనే అంశంపై సబ్బవరం మండలంలో గల జాగృతి సంస్థను, అమృతఫల రైతు ఉత్పత్తిదారుల కంపెనీని విశాఖపట్నంకి చెందిన ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ (ఐఐఎం) సోమవారం సందర్శించారు. ఈ మేనేజ్మెంట్ క్యాంపస్ నుండి మన దేశంలో గల వివిధ రాష్ట్రాలకు చెందిన 80 మంది విద్యార్థులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జాగృతి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కందర్ప సుజాత పాల్గొన్నారు. జాగృతి సంస్థ గత 3 దశాబ్దాలుగా గ్రామీణ ప్రాంతంలో సభ్యులకు అందిస్తున్న ఆరోగ్య, సామాజిక, వ్యవసాయ, డిజిటలేషన్, బ్యాంకింగ్ వివిధ సర్వీసులు గురించి ప్రొజెక్టర్ ద్వారా జాగృతి సంస్థ సీఈఓ కే.ఎల్.ఎన్ మౌక్తిక విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. అంతే కాకుండా జాగృతి సంస్థ ద్వారా ఏర్పాటు చేసిన 6 మండలాల్లో ఏడురైతుఉత్పత్తిదారుల కంపెనీలు రైతులతో చేస్తున్న వివిధ కార్యక్రమాలు గురించి, రైతు ఉత్పత్తిదారుల కంపెనీల మార్కెటింగ్ నైపుణ్యాలపై శిక్షణను నిర్వహించారు. అనంతరం అమృతఫల రైతు ఉత్పత్తిదారుల కంపెనీ, రైతుల పంటల సందర్శనలో భాగంగా అమృతపురం గ్రామంలో టమాట, మిరప, డ్రాగన్ ఫ్రూట్, కాలిఫ్లవర్, బీర తదితర పంటలను సందర్శించి, పంటలపై ఉన్న సందేహాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సోమవారం జరిగిన ఈ కార్యక్రమం ఐఐఎం విద్యార్థులకు చాలా ఉపయోగంగా ఉంటుందని ప్రొఫెసర్ జయంత్, సుధారాణి, భరత్ పేర్కొన్నారు.

# గుర్రాల పార్క్ అక్రమాలపై చర్యలేవి

## జీవీఎంసీ కార్పొరేటర్ గంగారావు



**విశాఖపట్నం, పతాకం న్యూస్:** జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో సిపిఎం కార్పొరేటర్ గంగారావు పిజిఆర్ఎస్ లో జీవీఎంసీ గుర్రాల పార్క్ అక్రమాలు మీద మెమోరాండం అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ముదసరలోన పార్కులో 2023లో జీవీఎంసీ కౌన్సిల్ లో ఆమోదం లేకుండానే అక్రమంగా రూ. 6 కోట్ల నిధులతో గుర్రాల స్వారీ శిక్షణా పార్కును నిర్మాణం చేపట్టారు. కౌన్సిల్ సభ్యులకు తెలియకుండానే భారీగా ముడుపులు తీసుకొని రూ. 3కోట్లును నిబంధనలకు విరుద్ధంగా ప్రభు అసోసియేట్ అనే సంస్థకు చెందిన కాంట్రాక్టర్ కు ఇచ్చేశారు. 2024 డిసెంబర్ 11న జరిగిన జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలో గుర్రాల పార్కు అక్రమాలపై తీవ్ర చర్చ జరిగింది. ఇందులో కొందరికి భారీగా ముడుపులు ముట్టాయని, ఈ ప్రాజెక్టు కౌన్సిల్ ఆమోదం లేకుండా చేపట్టటం చట్ట ధిక్కారం అని ఈ ప్రాజెక్టు రద్దు చేస్తూ తీర్మానం చేసారని తెలిపారు. అక్రమంగా కాంట్రాక్టర్ కు ఇచ్చిన రూ. 3 కోట్లు అడ్వాన్స్ చెల్లింపులు తిరిగి వసూలు చేయాలని, అక్రమ చర్యలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని, సమగ్ర విచారణ చేపట్టుకు అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్ లతో కమిటీ వేయాలని నిర్ణయించామన్నారు. వైసీపీ మేయర్ ను మార్చి తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి నుండి మీరు మేయర్ గా ఎన్నికయ్యారు. శ్రీనివాస్ మేయర్ పదవీ చేపట్టి ఏడాది కాలం కూడా పూర్తి అయ్యింది. మేయర్ కాంట్రాక్టర్ నుండి రూ.3 కోట్లు వసూలు చేసే చర్యలు చేపట్టలేదన్నారు. అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోలేదని, కనీసం ఈ అక్రమ గుర్రాల పార్క్ పై విచారణా కమిటీ కూడా వేయలేదన్నారు. ఇప్పుడు మేయర్ గతంలో రద్దు చేసిన తిరిగి గుర్రాల స్వారీ పార్కును చేపట్టడానికి మీరు ప్రతిపాదించే చర్యలు చేపట్టారు. గుర్రాల పార్క్ కాంట్రాక్టర్ మేయర్ ని కలిసిన తరువాత ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుందన్నారు. గతంలో తెలుగుదేశం కార్పొరేటర్లందరూ దీనిని వ్యతిరేకించారని తెలిపారు. ఇప్పుడు మీరే దీనిని ముందుకు తీసుకురావడం వెనుక గతంలో వలె భారీ ముడుపులకు లొంగి ఈ ప్రజా వ్యతిరేక చర్యకు పాల్పడినట్లు స్పష్టమౌతుందన్నారు. ఇది మేయర్ గా తెలుగుదేశం కూటమికి తగని పని అని మండిపడ్డారు. విశాఖ ప్రజలు జీవిఎంసికి పన్నుల ద్వారా చెల్లించిన నిధులను గుర్రాల స్వారీ పార్క్ పేర దుర్వినియోగం, అక్రమ చర్యకు పాల్పడటం, గత కౌన్సిల్ నిర్ణయానికి తూట్లు పొడవటం తెలుగు దేశం కూటమి పాలక వర్గానికి తగని పని అని అన్నారు. పై పెచ్చు గుర్రాల స్వారీకి ముడసరలోవ పార్క్ లోని స్థలంలో సుమారు 4 ఎకరాలు కేటాయించారని ఆగ్రహించారు. ఈ భూమి విలువ సుమారు రూ.200కోట్లు, పార్క్ స్థలాల్లో శాశ్వత కాంక్రీట్ నిర్మాణాలు, గుర్రాల స్వారీ ప్రాజెక్టులు వంటివి చేపట్టకూడదని మేయర్ కు తెలుసునని, ఈ పార్క్ న్ను 10 ఏళ్ళు పీపీపీ క్రింద ఈ ప్రైవేట్ సంస్థకి ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలుస్తుంది. గుర్రాల స్వారీ శిక్షణకు నెలకి 15వేలు నుండి 20 వేలు ఫీజు వసూలు చేస్తారని, అలాగే నిత్యం గుర్రాల స్వారీ జూదం నిర్వహిస్తారని పేర్కొన్నారు. విశాఖ నగరంలో ఈ ఫీజులు చెల్లించి ఎంత మంది గుర్రాల శిక్షణ పొందగలరు? కేవలం ధనవంతుల అవసరాల కోసం, రాజకీయ ముడుపుల కోసం, కాంట్రాక్టర్ లాభాల కోసం ముడసర లోవ పార్కుని అక్రమంగా కాంట్రాక్టర్ కి ధారాదత్తం చేయటాన్ని విశాఖ ప్రజలెవరూ హర్షించరని తెలిపారు. ఇప్పటికే ఎంవిపిలో 25 కోట్లతో నిర్మించిన స్మార్ట్ సిటీ ఇండోర్ స్పోర్ట్స్ ఎరినా అక్రమాల భాగోతం చూస్తున్నామన్నారు. ఇక్కడ టేబుల్ టెన్నిస్, బ్యాడ్మింటన్, వాలీ బాల్ ఆడాలంటే 6వేల నుండి 9 వేలు నెలకు వసూలు చేస్తున్నారని, ఇటువంటి ప్రాజెక్టులు ఎవరికీ ఉపయోగమని ప్రశ్నించారు. విశాఖ నగరంలో రోడ్లను ప్రైవేటీకరించొద్దని కోరినా, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశం అని నియంతృత్వ పద్ధతిలో నవంబర్ 21న జరిగిన కౌన్సిల్ లో మేయర్ ఆమోదం చేసుకున్నారని తెలిపారు. ఇప్పుడు మంచి నీరు, భూగర్భ మురుగు నీటి కాలువలు, పార్కులు వంటివి ప్రైవేటీకరణ చేయబోతున్నారని పేర్కొన్నారు. పౌర సేవలు ప్రైవేట్ సంస్థల పరం చేయటం ప్రజల ఉమ్మడి ఆస్తులు లూటీ చేయడమే నని ధ్వజమెత్తారు. కనుక వెంటనే ప్రజలకు నష్టదాయకమైన గతంలో జీవీఎంసీ కౌన్సిల్ నిర్ణయం మేరకు రద్దు చేసిన గుర్రాల పార్క్ ను చేపట్టొదని, కాంట్రాక్టర్ కి ఇచ్చిన రూ 3కోట్లు తిరిగి వసూలు చేయాలని, ఇందులో జరిగిన అవినీతి, అక్రమాలపై ఫ్లోర్ లీడర్లతో విచారణ కమిటీ వేయాలని మేయర్ ను కోరారు.

# అడ్డతీగల సొసైటీ వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**అడ్డతీగెల, పతాకం న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం అడ్డతీగల మండల కేంద్రం సొసైటీ వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ అధ్యక్షులు బూర్లే హరిబాబు ప్రారంభించారు. వారు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ గత ప్రభుత్వం లో కొనుగోలు చేసిన వెంటనే డబ్బు రైతులకి జమ అయ్యేది కాదు. కాని తెలుగు దేశం ప్రభుత్వం లో ధాన్యం కొనుగోలు చేసిన మూడవ రోజునే రైతు అకౌంట్ లో డబ్బులు జమ అవుతాయని తెలిపారు. అగ్రికల్చర్ అధికారి శివ ప్రసాద్ మాట్లాడుతూ వరి ఎ గ్రేడ్ రకం రు. 1792 లు, సాధారణ రకం రు. 1777 లు. గాను ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో వ్యవసాయం శాఖ డైరెక్టర్లు మెడిద గీత దేవి, బలువు సత్యవతి, కూటమి నాయకులు, సొసైటీ సి.ఇ.ఓ, సిబ్బంది పాల్గొన్నారు.

# తర్లువాడలో ఏం జరుగుతోంది?



**విశాఖపట్నం, పతాకం న్యూస్:** విశాఖపట్నం జిల్లా భీమిలి నియోజకవర్గం పరిధి ఆనందపురం మండలం తర్లువాడలో గూగుల్ డేటా సెంటర్ కోసం భూములివ్వని సాగుదారులపై రాష్ట్ర ప్రభుత్వం బెదిరింపులకు దిగుతున్నట్లు తెలుస్తోంది. భూములు ఇవ్వకపోయినా ఎలాగైనా లాక్కుకుంటామని ప్రచారం చేస్తూ అధికారులు సాగుదారుల్లో భయాందోళనలు రేకెత్తిస్తున్నారు. పోలీసు పహారా ఏర్పాటు చేయడమే కాకుండా డ్రోన్ సర్వే, సాయిల్ టెస్టింగ్ పనులు సైతం ఈ ప్రాంతంలో చేపడుతోంది. 15 బిలియన్ డాలర్ల వ్యయంతో తర్లువాడలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు కానుందని, దేశంలో ఆర్థిక సంస్కరణలు ప్రారంభమయ్యాక ఇంత పెద్ద ఎత్తున పెట్టుబడులు రావడం ఇదే మొదటిసారని ముఖ్యమంత్రి ప్రకటించారు. స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు క్షేత్రస్థాయిలో ఎన్ని ఆటంకాలు ఎదురైనా డేటా సెంటర్‌పై ముందుకు వెళ్లేందుకు అధికార యంత్రాంగాన్ని తరుముతున్నారు. తర్లువాడలో సాగుదారులపై ఒత్తిడి తెచ్చేలా చేస్తున్నారు. ఓ ప్రముఖ మీడియా ఇటీవల గూగుల్ డేటా సెంటర్ ప్రదేశాన్ని, తర్లువాడను సందర్శించింది. ఇప్పటికీ స్థానిక ప్రజానీకం, ముఖ్యంగా డి-పట్టాలు కలిగిన తర్లువాడ దళితులు, మహిళలు భూములు ఇచ్చేందుకు ససేమిరా అంటున్నారు. 'పంటలు పండే మా భూములు లాక్కొని, ఊరు వల్లకాడు చేసి గూగుల్ తెస్తారా?' అంటూ వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తర్లువాడ గ్రామానికి ఆనుకుని చుక్కకొండ, ఆ కొండకు దగ్గరగా 200 మీటర్లలో 150 దళిత కుటుంబాలు జీవిస్తున్నాయి. ఒక కిలోమీటరు దూరంలో ఇతర తరగతుల వారూ జీవిస్తున్నారు. డి-పట్టా భూముల్లో బంతి, కనకాంబరాలు, బెండ, ఉలవలు, బప్పాయి, మామిడి, ప్రకృతి సేద్యం చేస్తూ 40 ఏళ్లుగా జీవనం సాగిస్తున్నారు. ప్రధాని ఇందిరా గాంధీ హయాంలో తమకు డి పట్టాలు మంజూరయ్యాయని లబ్ధిదారులు, వారి కుటుంబసభ్యులు తెలిపారు. గూగుల్ డేటా సెంటర్‌కు తర్లువాడ గ్రామ దళితుల సాగులో ఉన్న వంద ఎకరాలే కీలకం కానున్నాయి. సుమారు 49 మందికి (ఒక్కొక్కరికీ రెండు ఎకరాలు చొప్పున) ఇక్కడ పట్టాలుండగా 15 మందితో ఇప్పటికే ప్రభుత్వ ఉన్నతాధికారులు కలుగజేసుకుని సంతకాలు పెట్టించారు. 32 మంది తాము సంతకాలు పెట్టబోమని తెగేసి చెప్పారు. అయినప్పటికీ డ్రోన్లతో మొత్తంగా 308 ఎకరాల్లో సర్వే పూర్తి చేశారు. గడిచిన వారం రోజుల నుంచీ ఈ భూముల వద్దకు తర్లువాడ దళితులను రానివ్వకుండా ఆనందపురం పోలీసులు పహారా కాస్తున్నారు. గూగుల్ డేటా సెంటర్ కోసం ఇలాంటి భూ సమస్యలు తలెత్తుతాయనే స్థానిక ఎమ్మెల్యే గంటా, ఆయన అనుచరులు కలిసి 80 మంది బిసి కులాలకు చెందిన వారి ఆక్రమణలో ఏళ్ల తరబడి కొన్ని భూములు (దళితులవి కాకుండా) ఉన్నట్లు రికార్డుల్లోకి పేర్లు ఎక్కించి ఆ భూముల్లో సాయిల్ టెస్టింగ్‌ను తాజాగా చేపట్టారు.

తర్లువాడ మాజీ సర్పంచ్ పైల కొండమ్మ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సహా ఆర్‌డిఓ తదితర రెవెన్యూ అధికారులంతా 49 మంది పట్టాదారులను పిలిపించుకుని భూములు ఇవ్వకపోయినా ప్రభుత్వం తీసుకుంటుందని చెప్పడంతో కొంతమంది ఇచ్చేశారని తెలిపారు. మిగిలిన 32 మంది సంతకాలు పెట్టబోమన్నారు. ఒకవేళ గూగుల్ కోసం స్థలాలు ఇవ్వాల్సి వస్తే తమకు దక్కిన రెండెకరాల్లో ఎకరాను ఇస్తామని, మిగతా ఎకరా భూమికి రెగ్యులరైజేషన్ ఇవ్వాలని సాగుదారులు కోరుతున్నారు. అంతేగానీ ప్రభుత్వం ఎకరాకు రూ.40 లక్షలు ఇవ్వజూపినా తమకు అవసరం లేదని, భూమే కావాలని తామంతా కోరుతున్నామని స్థానిక దళిత మహిళలు పారుపిల్లి అపయమ్మ, పైల సింహాచలం, కంచుబారిక అప్పల రాము, సూర అబద్ధం తదితరులు చెప్పారు. భూముల వ్యవహారమంతా ఇక్కడి బిసి నాయకులే చేస్తున్నారని, వారంతా గూగుల్ డేటా సెంటర్ ప్రదేశానికి దూరంగా ఉన్నారని తెలిపారు. తమకు ఈ భూములే జీవనాధారమని, సెంటు భూమి కూడా ఇవ్వబోమని పారుపిల్లి అప్పయమ్మ చెప్పారు.

## విమాన టికెట్లను రద్దు చేసుకుంటే.. 80శాతం రీఫండ్..

**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** విమాన ప్రయాణికులకు కేంద్ర ప్రభుత్వం త్వరలో ఒక శుభవార్త అందించనుంది. అత్యవసర కారణాలతో ప్రయాణానికి కొన్ని గంటల ముందు టికెట్ రద్దు చేసుకున్నా, ఇకపై టికెట్ మొత్తంలో సింహభాగం వెనక్కి రానుంది. విమాన టికెట్‌లోనే అంతర్లీనంగా ట్రావెల్ ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని ప్రవేశపెట్టడం ద్వారా, చివరి నిమిషంలో టికెట్ రద్దు చేసుకున్నా 80 శాతం వరకు రీఫండ్ పొందేలా కొత్త విధానాన్ని తీసుకురావాలని కేంద్రం యోచిస్తోంది. రానున్న 2-3 నెలల్లో ఈ విధానాన్ని అమలు చేసేందుకు పౌర విమానయాన శాఖ కసరత్తు చేస్తోంది.ప్రస్తుతం విమానం బయలుదేరడానికి మూడు గంటల ముందు టికెట్ రద్దు చేస్తే, దాన్ని 'నో-షో'గా పరిగణించి ఎలాంటి రీఫండ్ ఇవ్వడం లేదు. వైద్యపరమైన అత్యవసర పరిస్థితులను నిరూపిస్తే కొన్ని సందర్భాల్లో మాత్రమే విమానయాన సంస్థలు తమ విచక్షణ మేరకు రీఫండ్ ఇస్తున్నాయి. ఈ ఇబ్బందులను తొలగించేందుకు పౌర విమానయాన శాఖ కార్యదర్శి దేశీయ విమానయాన సంస్థలతో చర్చిస్తున్నారు. ఈ ఇన్సూరెన్స్ ప్రీమియం భారాన్ని ప్రయాణికులపై మోపకుండా, విమానయాన సంస్థలే భరించేలా ఒప్పందాలు చేసుకోనున్నారు. ఈ విధానంపై ఇప్పటికే ఓ ప్రముఖ విమానయాన సంస్థ ఇన్సూరెన్స్ కంపెనీలతో చర్చలు ప్రారంభించింది. "తక్కువ ధరల కేటగిరీ టికెట్లలోనూ ఈ ఇన్సూరెన్స్ జోడించడం ద్వారా ప్రయాణికులకు కొంతైనా రీఫండ్ దక్కేలా చూడాలని భావిస్తున్నాం" అని ఆ సంస్థ అధికారి ఒకరు తెలిపారు. టికెట్ రద్దు చేసుకుంటే డబ్బులు వస్తాయో, రావో అనే భయంతో చాలా మంది ప్రయాణాలను వాయిదా వేసుకుంటున్నారు. ఈ అనిశ్చితిని తొలగించి, రీఫండ్ ప్రక్రియను సులభతరం చేయడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. మరోవైపు, టికెట్ల రీఫండ్ విషయంలో




ప్రయాణికుల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తుతుండటంతో డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) కూడా రంగంలోకి దిగింది. రీఫండ్ నిబంధనలను ప్రయాణికులకు మరింత అనుకూలంగా మార్చేందుకు ప్రస్తుత నిబంధనలను సవరించే ప్రక్రియను ప్రారంభించింది. ప్రభుత్వం విమానయాన సంస్థల వాణిజ్య వ్యవహారాల్లో జోక్యం చేసుకోవాలనుకోవడం లేదని, కానీ ప్రయాణికుల ప్రయోజనాలను కాపాడటానికి కనీస ప్రమాణాలను నిర్దేశించడం అవసరమని డీజీసీఏ ముసాయిదా నిబంధనలలో పేర్కొంది.

## 26న రైతు, కార్మిక సంఘాల నిరసన




**కర్నూలు, పతాకం న్యూస్:** కనీస మద్దతు ధరలు, రైతు కార్మికుల వ్యతిరేక బిల్లుకు వ్యతిరేకంగా లేబర్ కోడ్లు రద్దు చేయాలని నవంబర్ 26వ తారీఖున రైతు సంఘాలు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో జరిగే నిరసన ప్రదర్శనలను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ప్రభాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. రైతుల ఢిల్లీ మార్చ్ జరిగి ఐదు సంవత్సరాలు పూర్తయింది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం వాగ్దానం చేసిన కనీస మద్దతు ధరలు, రుణమాఫీ, విద్యుత్ ప్రైవేట్ కరణ తదితర హామీలు నెరవేర్చ లేనందుకు నిరసనగా సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతులు మరియు లేబర్ కోడ్లు రద్దు చేయాలని కార్మికులు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన ర్యాలీ చేపట్టడం జరుగుతుంది. ఈ ర్యాలీలో రైతులు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు కె.వెంకటేశులు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశా నికి ముఖ్యఅతిథిగా వచ్చినటువంటి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ మాట్లాడారు. ఈ ఏడాది అధిక వర్షాల వల్ల పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. వచ్చిన అరకుర పంటను మార్కెట్కు తీసుకొని పోతే కనీసం మద్దతు ధరలు అమలు కాక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అన్నారు. పత్తి మొక్కజొన్న వేరుశనగ టమోటా ఉల్లి తదితర పంటలు వర్షానికి దెబ్బ తినడమే కాకుండా కనీసం మద్దతు ధరలు అందక రైతులు లక్షలాది రూపాయలు అప్పుల పాలయ్యారు. పైగా ఈ ఏడాది పత్తి దిగుమతి సుంకం ఎత్తివేయడం వల్ల పత్తి ధరలు పూర్తిగా తగ్గిపోయి అన్నారు. సోయాబీన్ మొక్కజొన్న పాలు పాల ఉత్పత్తులు పెద్ద ఎత్తున నరేంద్ర మోడీ ప్రభుత్వం దిగుమతి చేసుకోవడానికి ఒప్పందం చేసుకున్నది అన్నారు. దీనివల్ల వ్యవసాయ ఉత్పత్తులు ధరలు పూర్తిగా పడిపోయాయి అన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ సంస్థలు ఎక్కడ కూడా వ్యవసాయ ఉత్పత్తులను పూర్తిగా కొనుగోలు చేయకుండా దళారులకు అప్పచెప్పి అన్నారు. 2025 విత్తన చట్టం బిల్లును తీసుకొని వచ్చి కంపెనీలకు మేలు చేయబోతుందన్నారు. స్వేచ్ఛ వాణిజ్యం ఒప్పందంలో వ్యవసాయ రంగాన్ని తాకట్టు పెట్టింది అన్నారు. కాబట్టి ఈ రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా అంచలంచెలుగా కార్మిక సంఘాలతో కలిసి అన్ని రైతు సంఘాలు కలిసి పోరాటాలు నిర్వహిస్తుందన్నారు.

## లంక రైతులకు గుండెకోత



**రాజమహేంద్రవరం, పతాకం న్యూస్:** గోదావరి నదీ కోత అన్నదాతలకు గుండె కోత మిగులుస్తోంది. ఏటా వరదల సమయంలో వందల ఎకరాల లంక భూములు నదిలో కలిసిపోతున్నాయి. ఈ భూములపైనే ఆధారపడి జీవించే వేలాది మంది లంక రైతు కుటుంబాలు తీవ్ర నష్టం వాటిల్లుతోంది. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాల్సిన పాలకులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. వశిష్ట, గౌతమి నదీ పాయల నడుమ ఉన్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కోతపేట నియోజకవర్గంలో నదీ కోత ఎక్కువగా ఉంది. ఈ నియోజకవర్గంలోని ఆలమూరు, కొత్తపేట, ఆత్రేయపురం, రావులపాలెం మండలాల్లోని లంక భూముల్లో గత పదేళ్లుగా 1,300 ఎకరాలకుపైగా గోదావరి నదిలో కలిసిపోయాయి. ఆత్రేయపురం మండలం పేరవరం పులిదిండి, రాజవరం, వసంతవాడ, ర్యాలి, బొబ్బర్లంక ప్రాంతాల్లో ఈ ఏడాది వరదలకు 50 ఎకరాల లంక భూములకు ఈ పరిస్థితే పట్టింది. రావులపాలెం మండలం గోపాలపురం, కొమరాజులంక, లక్ష్మీపోలవరం, పొడగట్లపల్లి గ్రామాల్లో లంక భూములు 25 ఎకరాలకుపైగా కోతకు గురయ్యాయి. ఆలమూరు మండలం మడికి, బడుగువాని లంక, చెముడులంక, చొప్పెల్ల, మూలస్థానం, జొన్నాడ, ఆలమూరు గ్రామాల్లోనూ ఇదే పరిస్థితి. ఈ ఏడాది అక్టోబర్‌లో వచ్చిన వరదలకు పి.గన్నవరం మండలంలో 20 ఎకరాల కొబ్బరి తోట నదీ కోతకు గురైంది. ఇదే మండలంలో లంకలగన్నవరం, కోడురులంక, పొట్టిలంక, కొండుకుదురులంక, పెదపట్నం లంక, బూరుగువానిలంక, ఊడిమూడి లంకలూ కోతకు గురయ్యాయి. గోదావరి ఎగువన ఉన్న సీతానగరం మండలం బొబ్బిల్లంక, జాలిమూడిలోనూ లంక భూములు నదిలో కలిసిపోయాయి. గోదావరి నదిలో ఇసుక తవ్వకాలు, మట్టి తవ్వకాల వల్ల ప్రవాహం దిశను మార్చుకుంటుంది. ధవళేశ్వరంలోని కాటన్ బ్యారేజీ ఎగువనా, దిగువనా ఇసుక తవ్వకాలను నిర్వహిస్తున్నారు. ఇష్టానుసారంగా డ్రెడ్జింగ్ పనులను నిర్వహిస్తున్నారు. మోతాదుకు మించి నదిలో ఇసుకను తవ్వడంతో ప్రవాహ వేగం పెరగడంతోపాటూ గట్లు కోతకు గురవుతున్నాయని లంక రైతులు చెబుతున్నారు. దీనికి తోడు లంకల్లో మట్టిని కొంతమంది అక్రమార్కులు తవ్వేస్తూ ఇటుక బట్టీలకు తరలిస్తున్నారు. దీనివల్ల వరదల సమయంలో నీరు లంక పొలాల్లోకి ప్రవేశిస్తోంది. తవ్వకాలు జరిపిన ప్రదేశానికి సమీపంలోని భూములు కోతకు గురై సముద్రంలో కలిసిపోతున్నాయని రైతులు చెబుతున్నారు.

## నిరసన తెలపడం నేరమా..!

### మెడ, రెండు చేతులు విరిగేలా ఖాకీ జులుం : ఢిల్లీ పోలీసుల వీరంగం



**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** దేశ రాజధానిలో వాయు నాణ్యత దిగజారుతున్నందుకు నిరసనగా న్యూఢిల్లీలోని ఇండియా గేట్ సమీపంలో నిరసన తెలుపుతున్న ఆందోళనకారులపై ఖాకీలు పైశాచికంగా విరుచుకుపడ్డారు. ఆమ్ ఆద్మీ సర్కార్ ఓడిపోయి బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అక్కడ వాయు నాణ్యత మరింతగా దిగజారుతోంది. మొత్తం వాయు నాణ్యత సూచిక (ఎక్యూఐ) 381 వద్ద నమోదైందని కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు (సిపిసిబి) తెలిపింది. గాలి నాణ్యత దిగజారుతున్న తీరుపై ఇండియాగేట్ వద్ద గత కొన్ని రోజులుగా ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి నిరసన కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఢిల్లీలోని డబుల్ ఇంజన్ సర్కార్‌కు ఈ పరిణామాలు మింగుడుపడటంలేదు. మాకు వ్యతిరేకంగా నిరసనగళం విప్పుతారా..? అంటూ ఢిల్లీలోని బిజెపి సర్కార్ ఆదేశాలతో పోలీసులు విరుచుకుపడ్డారు. ఓ నిరసన కారుడ్ని కిందపడేసి మెడ మీద చేయివేసి బలంగా నొక్కుతుంటే.. మరో ఇద్దరు పోలీసులు ఆయన చేతులు విరిగేలా జులుం ప్రదర్శించారు. బలప్రయోగం చేసినా వాయు కాలుష్యంపై తమ పోరాటం ఆగదని నిరసనకారులు స్పష్టం చేశారు.

## శబరిమలకు రికార్డు స్థాయిలో భక్తుల రాక



**కేరళ:** కేరళలోని శబరిమల అయ్యప్ప క్షేత్రం భక్తులతో కిటకిటలాడుతోంది. మండల-మకరవిలక్కు వార్షిక తీర్థయాత్ర నేపథ్యంలో స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. యాత్ర మొదలైన తొలి వారంలోనే ఏకంగా 5.75 లక్షల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని అధికారులు ప్రకటించారు. శనివారం ఒక్కరోజే సాయంత్రం 7 గంటల సమయానికి 72 వేల మందికి పైగా భక్తులు సన్నిధానానికి చేరుకున్నట్లు వెల్లడించారు. భక్తుల ప్రవాహం నిరంతరాయంగా కొనసాగుతోందని అధికారులు తెలిపారు. అప్పుడప్పుడు వర్షం పడుతున్నా యాత్రకు ఎలాంటి ఆటంకం కలగడం లేదని, భక్తులు పవిత్రమైన 18 మెట్లు ఎక్కేందుకు వీలుగా క్యూ షెల్టర్ల వద్ద ఎక్కువసేపు వేచి ఉండాల్సిన అవసరం లేకుండా ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. మరోవైపు, భక్తుల రద్దీ, ఏర్పాట్లపై మంత్రి వీఎన్ వాసవన్ ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు (టీడీబీ) అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. యాత్ర ప్రారంభంలో భక్తులు భారీగా పోటెత్తడంతో, రద్దీ నిర్వహణను మెరుగుపరచాలని కేరళ హైకోర్టు ఇటీవల అధికారులను ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే తొలుత రోజుకు 5 వేలకు పరిమితం చేసిన స్పాట్ బుకింగ్‌ల సంఖ్యను, భక్తుల రద్దీకి అనుగుణంగా సర్దుబాటు చేసుకునేందుకు కోర్టు అనుమతి ఇచ్చింది.

# చలికాలంలో అనారోగ్యం

## ఈ సీజన్‌లో ఆరోగ్యంగా ఉండాలంటే.. నిపుణుల సూచనలివే!

సీజనల్ వ్యాధులు జనాల్ని ఉక్కిరిబిక్కిరి చేస్తుంటాయి. వర్షాకాలంలో ఒకరకమైన జబ్బులు ఇబ్బంది పెడితే.. చలికాలం?లో మరో రకమైన రోగాలు వెంటాడుతాయి. శీతాకాలంలో ఉష్ణోగ్రతలు బాగా తగ్గిపోవడంతో వాతావరణం చాలా చల్లగా మారిపోతుంది. దీంతో జలుబు, దగ్గు, చర్మం పొడిబారడం, కీళ్ల నొప్పులు వంటి అనేక సమస్యలు వేధిస్తుంటాయి. వీటి బారి నుంచి తప్పించుకోవాలంటే కొన్ని జాగ్రత్తలు పాటించాలని నిపుణులు సూచిస్తున్నారు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం! చలికాలంలో శరీరం వెచ్చగా ఉండాలంటే మందమైన దుస్తులు ధరించాలంటున్నారు నిపుణులు. సిల్క్ దుస్తులు కాకుండా ఉన్ని, సింథటిక్ ఫ్యాబ్రిక్‌కు ప్రాధాన్యం ఇవ్వాలని సూచిస్తున్నారు. అలాగే, బయటకు వెళ్లినప్పుడు టోపీ, కాళ్లకు సాక్స్, చేతులకు గ్లౌవ్స్ ధరిస్తే మంచిదని తెలియజేస్తున్నారు. దుస్తులు కొంచెం తడిగా ఉన్నా వేసుకోవద్దని, అవి చలిని మరింత పెంచుతాయని పేర్కొంటున్నారు. రాత్రిళ్లు మందమైన దుప్పట్లు, రగ్గులను కప్పుకొంటే వెచ్చగా ఉండి, హాయిగా నిద్ర పడుతుందని సూచిస్తున్నారు. ఈ సీజన్‌లో శరీర ఉష్ణోగ్రత కూడా తగ్గిపోతుంది. కాబట్టి పౌష్టికాహారాన్ని అప్పటికప్పుడు వండుకొని వేడివేడిగా తినాలని నిపుణులు చెబుతున్నారు. ఈ కాలంలో రోగనిరోధక శక్తి చాలా తగ్గుతుందని, దీంతో అనారోగ్య సమస్యలొస్తాయని అంటున్నారు. అందుకే రోగనిరోధక శక్తిని పెంచుకోవడం కోసం విటమిన్ %జ% లభించే ఆరెంజ్, దానిమ్మ, జామ వంటి సీజనల్ పండ్లను కచ్చితంగా తినాలని సలహా ఇస్తున్నారు. శారీరక శక్తి కోసం గోధుమలు, మిల్లెట్లతో చేసిన ఆహారం తినాలని పేర్కొంటున్నారు. పాలకూర, కాలే వంటి



ఆకుకూరలు, బ్రోకలీ, బ్రస్సెల్స్ మొలకలు వంటి క్రూసిఫెరస్ కూరగాయలు, క్యారెట్లు, చిలగడదుంపలు వంటి వేరు కూరగాయలు, అన్నీ మెరుగైన రోగనిరోధక పనితీరు, జీర్ణ ఆరోగ్యం, హృదయ సంబంధ ఆరోగ్యానికి దోహదం చేస్తాయని అధ్యయనం పేర్కొంది. వాతావరణంలో మార్పు వల్ల జలుబు, దగ్గు, చిన్నపాటి ఆరోగ్య సమస్యలొస్తాయంటున్నారు నిపుణులు. అందుకే, బయటకు వెళ్లినప్పుడు మాస్కులు ధరించాలని, సూర్యరశ్మిలో వాకింగ్ చేయడం వల్ల వ్యాయామం అవుతుందని తెలియజేస్తున్నారు. తద్వారా విటమిన్ డి లభిస్తుందని పేర్కొంటున్నారు. అంతేకాకుండా, ఇంట్లోనే యోగా, ప్రాణాయామం, తేలికపాటి వ్యాయామాలు చేసి శరీరాన్ని చురుకుగా ఉంచుకోవాలని సలహా ఇస్తున్నారు. పిల్లలు, పెద్దలు వీలైనంతవరకు బయటకు వెళ్లకుండా చూసుకోవాలని చెబుతున్నారు. ఈ సీజన్?లో శారీరక శ్రమ వేసవిలో కంటే ఎక్కువ ప్రయోజనాలను అందిస్తుందని %చీన్‌ఱశీఖశ్రీ ాఱఎత్ఖుతీఎ శీట వీవసఱఅషఱఅవ% అధ్యయనం పేర్కొంది. ఇది రోగనిరోధక శరీరాల ఉత్పత్తిని పెంచుతుందని, మెదడుకు ఎక్కువ ఆక్సిజన్ చేరుకోవడానికి అనుమతిస్తుందని, తద్వారా దాని పనితీరును మెరుగుపరుస్తుందని తెలిపింది. శీతాకాలంలో చర్మం పొడిబారుతుంది. దీన్ని నివారించాలంటే ప్రతిరోజూ గోరువెచ్చని నీటితో స్నానం చేయాలని నిపుణులు చెబుతున్నారు. ఆ తర్వాత బాడీకి మాయిశ్చరైజర్ లేదా నూనె రాసుకోవాలని సూచిస్తున్నారు. ఈ కాలంలో దాహం తక్కువగా ఉంటుందని, అయినా, రోజుకు కనీసం 2 నుంచి 3 లీటర్ల నీరు తాగాలంటున్నారు. ఈ క్రమంలో సాధారణంగా మహిళలు రోజుకు సగటున 9 కప్పులు, పురుషులు సగటున 13 కప్పుల నీటిని తాగాలని అధ్యయనంలో పేర్కొంది. దీంతో చర్మం ఆరోగ్యంగా, తాజాగా ఉంటుందంటున్నారు నిపుణులు. అలాగే, వారానికి రెండు సార్లయినా కొబ్బరి నూనెతో మసాజ్ చేయించుకుంటే జుట్టు పొడిబారకుండా ఉంటుందని పేర్కొంటున్నారు. కొంతమంది ఇంట్లో వెచ్చదనం కోసం హీటర్స్ వాడుతుంటారు. దీంతో ఇల్లు తొందరగా వెచ్చగా మారుతుంది. కానీ, వాటిని ఇతర వస్తువులకు దూరంగా పెట్టాలంటున్నారు నిపుణులు. లేదంటే ప్రమాదాలు జరిగే అవకాశముందని హెచ్చరిస్తున్నారు.

ఇంటి తలుపులు, కిటికీలు రోజంతా మూసేస్తే తేమతో పాటు బ్యాక్టీరియా పెరుగుతుందని చెబుతున్నారు. అందుకే, అప్పుడప్పుడు గాలి వచ్చేలా కిటికీలు తెరవాలని సూచిస్తున్నారు. గోడలు, నేల తడిగా ఉంటే ఫంగస్ పెరిగే అవకాశముందని తెలియ జేస్తున్నారు. అవి ఎప్పుడూ పొడిగా ఉండేలా చూసుకోవాలని పేర్కొంటున్నారు. అల్లం టీ, తులసీ టీ, మిరియాల సూప్ వంటివి దగ్గు, జలుబు నుంచి ఉపశమనం కలిగిస్తాయి. పాదాల పగుళ్లు తగ్గాలంటే అరటిపండు గుజ్జును అప్లై చేసి, 15 నిమిషాల తర్వాత కడగాలి.

కాళ్ల వాపులుంటే నువ్వుల నూనెతో మర్దనా చేసుకుంటే ఫలితం ఉంటుంది.

పెదాలు పొడిబారకుండా ఉండాలంటే వాటిపై కొబ్బరి నూనె లేదా తేనె లేదా పాలమీగడ రాసుకోవాలి.

చుండ్రు పోవాలంటే జుట్టును వేపనూనెతో మర్దనా చేయాలని, ఇందులో యాంటీ బ్యాక్టీరియా, యాంటీ ఫంగల్ లక్షణాలు ఉంటాయి.

# పొట్టి జుట్టుతో ఎన్నో హెయిర్ స్టైల్స్



ఆడవాళ్ళ అందాన్ని జుట్టు మరింత పెం చేస్తుంది. అయితే అందరి ఇష్టాయిష్టాలు వేర్వేరుగా ఉంటాయి. అందరికీ ఒకటే నచ్చక్కర్లేదు. పైగా అందరూ ఒకేలా ఉండాలని రూల్ కూడా లేదు. కాబట్టి ఎవరికి ఎలా నచ్చితే అలా తయారవుతూ ఉంటారు. ఏదేమైనా ప్రతి ఒక్కరు అందంగా ఉండాలని మంచిగా తయారవ్వాలని అనుకుంటూ ఉంటారు. పైగా ఆడవాళ్ళ అందాన్ని జుట్టు మరింత పెంచుతుంది. శిరోజాలు అందంగా ఉండి మంచి హెయిర్ స్టైల్ వేసుకుంటే అందం రెట్టింపు అవుతుంది. అందుకనే చాలా మంది ఆడవాళ్లు ఎక్కువగా కురులపై శ్రద్ధ పెడతారు. మీది కూడా షార్ట్ హెయిర్ అయితే మీరు షార్ట్ హెయిర్‌తో ఎలాంటి హెయిర్ స్టైల్స్ వేసుకుంటే బాగుంటుందా అని ఆలోచిస్తున్నారా..? అయితే మీ కోసమే ఈ టిప్స్.. వీటిని కనుక మీరు ఫాలో అయ్యారంటే కచ్చితంగా మీరు మీ అందాన్ని రెట్టింపు చేసుకోవచ్చు. పైగా ఎంతో అందంగా తయారవ్వొచ్చు. అదే విధంగా చాలా మంది పొట్టి జుట్టు తో ఉంటారు అటువంటి వాళ్ళు పెళ్లికి ఎలా తయారవ్వాలని తెగ ఆలోచిస్తూ ఉంటారు. వాళ్లకి ఈ హెయిర్ స్టైల్ బాగా ఉపయోగ పడతాయి మరి మీరు కూడా వాటి కోసం ఓ లుక్ వేసేయండి. మీరు అందంగా కనబడటానికి ఓపెన్ హెయిర్ బాగుంటుంది. స్ట్రెయిట్ హెయిర్ లుక్ మిమ్మల్నిఅందంగా మార్చేస్తుంది. దీని మీద మీరు కొంచెం జూలరీ పెట్టుకుంటే చాలా బాగుంటారు. కాబట్టి ఓపెన్ స్ట్రైట్ హెయిర్‌ని మీరు వేసుకోండి. ఇది మీకు బాగా సెట్ అవుతుంది. అలానే మీ హెయిర్ స్టైల్‌ని చూసి అంతా బాగుంది అని అంటారు. ఎప్పటికప్పుడు హెయిర్ కట్ చేయించుకోవడం, మంచి షాంపూని వాడడం, కండిషనర్‌ని వాడడం లాంటివి చేస్తారు పైగా స్ట్రైటనింగ్ చేయించుకోవడం కలర్ వేయించుకోవడం ఇలా ఎవరి టేస్ట్‌కి తగ్గట్టు వాళు ఫాలో అవుతూ ఉంటారు. అయితే కొంతమంది మాత్రం హెయిర్‌ని మెంటెయిన్ చేయలేక కట్ చేసేస్తూ వుంటారు. ఇలా కొందరు షార్ట్ హెయిర్ కింద కట్ చేస్తే కొంత మంది మాత్రం పొడవాటి జుట్టుని ప్రిఫర్ చేస్తారు. చాలా మంది ప్లెయిన్‌గా కానీ స్ట్రైట్‌గా కానీ జుట్టు ఉంటే ఇష్టపడరు. మీరు కూడా అలాంటి వారు అయితే కర్ల్ చేసుకోండి. కర్ల్ చేసుకోవడం వల్ల జుట్టు అందంగా ఉంటుంది జుట్టు అంతా కూడా మంచి వాల్యూమ్‌తో బౌన్సీగా ఉంటుంది. కాబట్టి ఈ విధంగా షార్ట్ హెయిర్ వాళు తయారవ్వచ్చు. నిజంగా ఇది బాగా అందర్నీ ఆకట్టుకుంటుంది పైగా మీ అందాన్ని మరింత పెంచుతుంది. అందరికీ కర్లీ హెయిర్ స్టైల్ నచ్చేస్తుంది కూడా. ఇది కూడా ఎంతో మంచి ఐడియా. చాలా మంది పెళ్లి కూతుళ్ళు అత్తింటివారు ఇచ్చిన దుపట్టాని వేసుకుంటారు. మీకు కూడా ఆ ఆచారం ఉంటే దుపట్టాని వేసుకోవచ్చు. మీకు కూడా షార్ట్ హెయిర్ ఉన్నట్లయితే తల పైన దుపట్టా వేసుకుని కవర్ చేయండి ఇలా చేయడం వల్ల మీరు చాలా అందంగా కనపడతారు. పైగా మొత్తం జుట్టు కవర్ అవుతుంది అలానే మీరు మంచిగా కనపడతారు కూడా. అందంగా మీరూ చిన్నచిన్న పూసలు లాంటివి తల పైన పెట్టుకుని మీరు మీ హెయిర్‌ని వదిలేసుకోవచ్చు. ఇది కూడా చాలా అందంగా కనబడుతుంది. నిజానికి షార్ట్ హెయిర్ ఉందని మీరు బాధ పడక్కర్లేదు. షార్ట్ హెయిర్‌తో కూడా చక్కటి హెయిర్ స్టైల్‌ని వేసుకోవచ్చు. పెళ్లికి ఈ విధంగా మీరు తయారై అందమైన లుక్‌ని పొందొచ్చు. చాలా మంది పొట్టి జుట్టు కలవాళ్ళు బాధ పడుతూ ఉంటారు. ఏ హెయిర్ స్టైల్ వేసుకోవాలి ఎలా ఉండాలి అని అటువంటి వాళ్లకే ఈ చక్కటి సమాచారం. పైగా చిన్న చుట్టూ ఉన్న వాళ్లు అందంగా కనపడతారు వీటిని కనుక ఫాలో అయ్యారు అంటే. కానీ ఎక్కువ మంది పెళ్లి కదా నాది తక్కువ జుట్టే అని గిల్టీగా ఫీలవుతారు. కానీ ఈ విధంగా ఫాలో అయితే ఆ బాధ ఉండదు. ఈ మధ్య కాలంలో చాలా మంది ముడులను కూడా వేసుకుంటున్నారు. చాలా విధాలుగా మనం ముడిని వేసుకో వచ్చు. ఇలా ముడి వేసుకోవడం కూడా చాలా స్టైలిష్‌గా ఉంటుంది. షార్ట్ హెయిర్‌తో బాధపడే వాళ్ళు చక్కగా ముడిని వేసుకోవచ్చు. నిజంగా ఇది చాలా సింపుల్‌గా ఉంటుంది. పైగా త్వరగా వేసుకోవచ్చు కూడా. చూడడానికి ఎంత క్యూట్‌గా కనబడుతుంది. మీ జుట్టు కేవలం తక్కువగా ఉందని మీరు ఏ మాత్రం ఇబ్బంది పడాల్సిన పనే లేదు. దీని కోసం పెద్దగా కష్ట పడక్కర్లేదు కూడా. సులభంగా మీరు ఈ హెయిర్ స్టైల్‌ని వేసుకోవచ్చు. పైగా అందమైన లుక్‌ని కూడా పొందొచ్చు. మీ జుట్టును తిప్పేసి పైన ముడి వేసుకుని హెయిర్ స్టైల్ చేసుకుంటే చక్కగా అందంగా జుట్టు ఉంటుంది. అందరూ మీ జుట్టును చూసి మెచ్చుకుంటారు కూడా. చాలా మంది షార్ట్ హెయిర్ ఉంది అని ఇబ్బంది పడతారు. కానీ, పెళ్లికి ఈ విధంగా హెయిర్ స్టైల్స్ వేసుకుంటే ఏ మాత్రం రిగ్రెట్ అవ్వక్కర్లేదు.

# గాజాలో దారుణ పరిస్థితులు



**గాజా సిటీ :** అమెరికా మధ్యవర్తిత్వంతో ఇజ్రాయిల్-హమాస్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చినా.. అది నిత్యం ఉల్లంఘనలకు గురవుతున్నది. ఇజ్రాయిల్ ఈ ఒప్పందానికి పదే పదే తూట్లు పొడుస్తున్నది. గతనెల 11 నుంచి కాల్పుల విరమణ అమల్లోకి వచ్చిన విషయం విదితమే. ఇక అప్పటి నుంచి ఇజ్రాయిల్ జరుపుతున్న దాడులతో గాజా పట్టణంలో 67 మంది పాలస్తీనా చిన్నారులు మృతి చెందారు. ఈ విషయాన్ని ఐక్యరాజ్యసమితి బాలల నిధి (యూనిసెఫ్) వెల్లడించింది. జెనీవాలో జరిగిన విలేకరుల సమావేశంలో యూనిసెఫ్ ప్రతినిధి రికార్డో పైరెస్ ఈ వివరాలను వెల్లడించారు. ఈ వివరాల ప్రకారం.. దక్షిణ గాజాలోని ఖాన్ యూనిస్‌లో ఇజ్రాయిల్ జరిపిన వైమానికదాడిలో ఒక శిశువు ప్రాణాలు కోల్పోయింది. బుధవారం జరిగిన దాడుల్లో మరో ఏడుగురు పిల్లలు మరణించారు. "ఇది కాల్పుల విరమణ సమయంలో జరుగుతోంది. ఈ ధోరణి భయంకరమైంది" అని రికార్డో పైరెస్ అన్నారు. ప్రతి మరణం వెనుక ఒక కుటుంబం.. ఒక కల ఉంది. నిరసంతర హింస వీటన్నిటినీ క్షణాల్లో నేలమట్టం చేస్తోంది" అని ఆయన ఆందోళన వెలిబుచ్చారు. ఇజ్రాయిల్ వరుస దాడులతో పాలస్తీనాలోని సాధారణ పౌరులేగాక.. మహిళలు, చిన్నారులు కూడా చనిపోతున్నారు. 2023 అక్టోబర్ నుంచి ఇప్పటి వరకు ఇజ్రాయిల్ చేసినదాడులలో 64వేల మంది పాలస్తీనా చిన్నారులు మరణించటం, గాయపడటం జరిగిందని యూనిసెఫ్ అంచనా వేస్తోంది. సేవ్ ద చిల్డ్రెన్ నివేదిక ప్రకారం.. సగటున 475 మంది పాలస్తీనా చిన్నారులు 'జీవితాంతం మిగిలిపోయే గాయాల'తో బాధపడుతున్నారు. అలాగే గాజాపై ఇజ్రాయిల్ విధిస్తున్న ఆంక్షల కారణంగా ఆహార కొరత తీవ్రమై.. పిల్లలు ఆకలితో మరణించే ఘటనలూ అక్కడ నమోదవుతున్నాయి. ఈ వారం ఖాన్ యూనిస్ ప్రాంతంలో తమ సైనికులపై కాల్పులు జరిగాయన్న కారణం చూపి ఇజ్రాయిల్ గాజాపై వైమానిక దాడులకు దిగింది. ఈ దాడుల్లో కనీసం 32 మంది పాలస్తీనీయులు మరణించారని కథనాలు వెలువడ్డాయి.ఇజ్రాయిల్ సహాయక సరుకుల రవాణాపై కొనసాగిస్తున్న ఆంక్షలతో గాజా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా శీతాకాలంలో అవసరమైన గూడారాలు, వేడి ఏర్పాట్లు లేకపోవటంతో పిల్లలు బయటే పడుకుంటూ వణుకుతున్నారు. "గాజాలో పిల్లలకు సురక్షిత స్థలం ఎక్కడా లేదు. వారి బాధల్ని ప్రపంచం సాధారణంగా తీసుకోవద్దు" అని పైరెస్ పిలుపునిచ్చారు.

# తేజస్ భద్రతపై అనుమానాలు.. వాస్తవాలు ఇవిగో!



**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** దుబాయ్‌లో జరిగిన ఎయిర్ షోలో తేలికపాటి యుద్ధ విమానం తేజస్-ఎంకే1 కూలిపోవడం స్వల్ప ఆందోళన రేకెత్తించింది. అర్జెంటీనా, ఈజిప్ట్ వంటి దేశాలు ఈ విమానం కొనుగోలుకు ఆసక్తి చూపుతున్న తరుణంలో ఈ ఘటన జరగడం కొంత నిరాశ కలిగించే విషయమే. అయితే, ప్రపంచ ప్రసిద్ధ యుద్ధ విమానాలతో పోలిస్తే తేజస్ భద్రతా రికార్డు ఎంతో మెరుగ్గా ఉందని గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.

యుద్ధ విమానాల భద్రతను ప్రతి లక్ష గంటల ప్రయాణానికి ఎన్ని ప్రమాదాలు జరిగాయన్న దాని ఆధారంగా లెక్కిస్తారు. 2001లో తొలిసారి గాల్లోకి ఎగిరిన తేజస్, ఇప్పటివరకు సుమారు 18,000 గంటలు ప్రయాణించింది. ఈ 24 ఏళ్లలో రెండుసార్లు ప్రమాదాలకు గురైంది. ఈ లెక్కన ప్రతి లక్ష గంటలకు తేజస్ ప్రమాదాల సగటు 11.1గా ఉంది. ఇది అమెరికాకు చెందిన ఎఫ్-16 తొలి నాళ్ల రికార్డు కన్నా చాలా మెరుగైనది. ఎఫ్-16 విమానాలు ప్రారంభంలో లక్ష గంటలకు 600కు పైగా ప్రమాదాల రేటును నమోదు చేశాయి. ప్రస్తుతం దాని సగటు 3.55కు తగ్గింది. ఇక ఫ్రాన్స్ రఫేల్ ప్రమాదాల రేటు 3 లోపే ఉండగా, పాకిస్థాన్ వాడే జేఎఫ్-17 విమానాల ప్రమాదాల రేటు 26.3గా ఉంది. ఈ లెక్కన తేజస్ అత్యంత సురక్షితమైన విమానాల్లో ఒకటిగా నిలుస్తుంది.

అయితే, ఈ గణాంకాలు సానుకూలంగా ఉన్నప్పటికీ, ఈ ప్రమాదం మరో కీలక సమస్యను తెరపైకి తెచ్చింది. తేజస్ తయారీ సంస్థ హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హాల్) పనితీరుపై భారత వాయుసేన చాలాకాలంగా అసంతృప్తితో ఉంది. హాల్‌పై తమకు నమ్మకం కుదరడం లేదని ఈ ఏడాది ఫిబ్రవరిలో ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ బహిరంగంగానే వ్యాఖ్యానించారు.

2025 ఫిబ్రవరి నాటికి 11 తేజస్-ఎంకే1ఏ విమానాలు అందిస్తామని చెప్పి, ఇంతవరకు ఒక్కదాన్ని కూడా సిద్ధం చేయలేకపోయిందని ఆయన గుర్తుచేశారు. ఇంజిన్లు అందలేదని హాల్ చెప్పినా, ప్రస్తుతం 4 ఇంజిన్లు సిద్ధంగా ఉన్నా విమానాల సరఫరాలో జాప్యం కొనసాగుతోంది.

ఒకవైపు మిగ్ విమానాలను తొలగిస్తుండటంతో వాయుసేన స్క్వాడ్రన్ల బలం తగ్గిపోతోంది. ఇలాంటి కీలక సమయంలో తేజస్ విమానం కూలిపోవడం, హాల్ సరఫరాలో విఫలమవడం వాయుసేనకు తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.

అనంతరం జాయింట్ సీపీ తఫ్సీర్ ఇక్బాల్ మాట్లాడుతూ.. 65 లొకేషన్స్‌లో 226 క్రిటికల్ పోలింగ్ స్టేషన్లు గుర్తించినట్లు తెలిపారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్ల వద్ద పారామిలిటరీ బలగాల బందోబస్తు ఉంటుందన్నారు. అలాగే.. అన్ని పోలింగ్ స్టేషన్ల వద్ద పోలీసుల బందోబస్తు ఉంటుందని పేర్కొన్నారు. ఎన్నికల నిబంధన ఉల్లంఘన కేసులు 27 నమోదయ్యాయని చెప్పారు. ఇప్పటి వరకు రూ. 3 కోట్ల 60 లక్షల నగదు పట్టుకున్నట్లు వెల్లడించారు. 230 మంది రౌడీ షీటర్లను బైండ్ ఓవర్ చేసినట్లు సీపీ తఫ్సీర్ ఇక్బాల్ స్పష్టం చేశారు.




## దక్షిణాఫ్రికాతో రెండో టెస్టులో
# తొలి ఇన్నింగ్స్‌లో 201 పరుగులకే టీమిండియా ఆలౌట్



గౌహతి వేదికగా దక్షిణాఫ్రికాతో జరుగుతున్న రెండో టెస్టు మ్యాచ్‌లో టీమిండియా పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోయింది. సఫారీ బౌలర్ల ధాటికి తొలి ఇన్నింగ్స్‌లో భారత జట్టు కేవలం 201 పరుగులకే కుప్పకూలింది. దీంతో దక్షిణాఫ్రికాకు 288 పరుగుల భారీ తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం లభించింది. మూడో రోజు ఆటలో టీమిండియా బ్యాటర్లు పూర్తిగా విఫలమవడంతో మ్యాచ్‌పై దక్షిణాఫ్రికా పట్టు బిగించింది. ప్రస్తుతం భారత్ ఫాలో ఆన్ గండంలో చిక్కుకుంది. భారీ లక్ష్య ఛేదనలో బ్యాటింగ్ ప్రారంభించిన భారత్‌ను దక్షిణాఫ్రికా పేసర్ మార్కో యన్సెన్ తన నిప్పులు చెరిగే బంతులతో వణికించాడు. కేవలం 48 పరుగులిచ్చి 6 కీలక వికెట్లు పడగొట్టి భారత బ్యాటింగ్ ఆర్డర్‌ను పతనం చేశాడు. రిషభ్ పంత్ (7), రవీంద్ర జడేజా (6), నితీశ్ కుమార్ రెడ్డి (10) వంటి కీలక బ్యాటర్లతో పాటు టెయిలెండర్లను కూడా పెవిలియన్‌కు పంపి టీమిండియాను కోలుకోలేని దెబ్బ తీశాడు. అతనికి తోడుగా స్పిన్నర్ సైమన్ హార్మర్ 3 వికెట్లు, కేశవ్ మహారాజ్ ఒక వికెట్ తీసి భారత పతనానికి కారణమయ్యారు.

భారత ఇన్నింగ్స్‌లో ఓపెనర్ యశస్వి జైస్వాల్ (58), ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ (48) మాత్రమే చెప్పుకోదగ్గ స్కోర్లు చేశారు. జైస్వాల్ ఆరంభంలో నిలకడగా ఆడి హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అయితే మిడిలార్డర్ నుంచి అతనికి సరైన సహకారం అందలేదు. కేఎల్ రాహుల్ (22), సాయి సుదర్శన్ (15) త్వరగా ఔటయ్యారు. చివర్లో వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్ (134 బంతుల్లో 19) వికెట్ల పతనాన్ని అడ్డుకునేందుకు తీవ్రంగా పోరాడారు.

కానీ సుందర్ అర్ధశతకానికి రెండు పరుగుల దూరంలో ఔటవడంతో భారత ఇన్నింగ్స్‌కు తెరపడింది. అంతకుముందు, టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 489 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఆల్‌రౌండర్ సెనురన్ ముత్తుసామి (109) అద్భుతమైన సెంచరీతో ఆకట్టుకోగా, మార్కో జాన్సెన్ (93) విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడాడు. అతడు తృటిలో శతకం చేజార్చుకున్నాడు. వీరిద్దరితో పాటు స్టబ్స్ (49), వెర్రైన్ (45), బవుమా (41) కూడా రాణించారు. భారత బౌలర్లలో కుల్దీప్ యాదవ్ 4 వికెట్లు పడగొట్టగా, బుమ్రా, సిరాజ్ చెరో రెండు వికెట్లు తీశారు.

# అంధ మహిళల టీ20 వరల్డ్‌కప్ విజేత భారత్




**కొలంబో:** టోర్నీ ఆసాంతం అజేయంగా నిలిచిన భారత జట్టు.. అంధ మహిళల తొలి టీ20 వరల్డ్‌కప్ చాంపియన్‌గా నిలిచింది. ఓపెనర్ ఫులా సరెన్ (44 నాటౌట్), తెలుగమ్మాయి కరుణ కుమారి (42) రాణించడంతో.. ఆదివారం ఏకపక్షంగా జరిగిన ఫైనల్లో భారత్ 7 వికెట్ల తేడాతో నేపాల్‌పై ఘన విజయం సాధించింది. టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకొన్న భారత్ కట్టుదిట్టమైన బౌలింగ్‌తో ప్రత్యర్థిని నియంత్రించింది. దీంతో నేపాల్ జట్టు 20 ఓవర్లలో 114/5 స్కోరు మాత్రమే చేసింది. బ్యాటర్లను బౌలర్లు కట్టడి చేయగా.. ఫీల్డర్లు అద్భుతంగా రాణిస్తూ ప్రత్యర్థి నేపాల్‌ను ఒత్తిడిలోకి నెట్టారు. ఇన్నింగ్స్ మొత్తంలో నేపాల్ ఒకే ఒక బౌండ్రీ సాధించిందంటే భారత ఫీల్డర్లు ఎంత అద్భుతంగా బౌల్ చేశారో అర్థం చేసుకోవచ్చు. ఛేదనలో భారత్ 12.1 ఓవర్లలో 3 వికెట్లకు 117 పరుగులు చేసి గెలిచింది. ఓపెనర్‌గా బరిలోకి దిగిన సరెన్ ఎడాపెడా షాట్లలో స్కోరు బోర్డును పరుగులు పెట్టించడంతో భారత్ 10 ఓవర్లలో సెంచరీ మార్క్ దాటింది. 13వ ఓవర్ తొలి బంతిని ఫైన్ లెగ్ మీదుగా ఫోర్ బాదిన సరెన్ మ్యాచ్‌ను ఫినిష్ చేసింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా సరెన్ నిలిచింది. సెమీసలో ఆస్ట్రేలియాను భారత్ ఓడించగా.. పాకిస్థాన్‌పై నేపాల్ గెలిచింది.

భారత జట్టు వరల్డ్‌కప్ సాధించడంలో తెలుగమ్మాయి పి.కరుణ కుమారి కీలక పాత్ర పోషించింది. ఫైనల్లో టాప్ స్కోరర్ ఫులా సరెన్ తర్వాత అత్యధిక పరుగులు చేసింది. ఆంధ్రప్రదేశ్‌లోని పాడేరుకు చెందిన కరుణ కుమారి గత రెండేళ్లుగా అంధుల క్రికెట్‌లో నిలకడగా రాణిస్తోంది. ప్రస్తుతం విశాఖపట్నంలోని ప్రభుత్వ బాలికల అంధుల రెసిడెన్షియల్ పాఠశాలలో కరుణ పదో తరగతి చదువుతోంది. కరుణ ప్రతిభను గుర్తించిన అర్జున అవార్డు గ్రహీత, కోచ్ అజయ్ కుమార్ రెడ్డి ప్రోత్సాహంతో ఆమెకు జాతీయ జట్టులో చోటు లభించింది. తనకు లభించిన అవకాశాన్ని చక్కగా వినియోగించుకొంది.




### 2026 జనవరి 9న సినిమా విడుదల

# ప్రభాస్ 'ది రాజాసాబ్'



రెబల్ స్టార్ ప్రభాస్, దర్శకుడు మారుతి కలయికలో రూపొందుతున్న 'ది రాజాసాబ్' చిత్రం నుంచి అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న తాజా సమాచారం విడుదలైంది. ఈ సినిమాలోని 'రెబల్ సాబ్' అంటూ సాగే మొదటి పాటను చిత్ర బృందం విడుదల చేసింది.

'ఫ్యాన్స్ ఫెస్టివల్' పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో ఈ పాటను ఆవిష్కరించారు. యువతను ఆకట్టుకునే ఉత్సాహభరితమైన బాణీలతో థమన్ స్వరపరచిన ఈ పాట సంగీత ప్రియులను అలరిస్తోంది. ఈ పాటలో ప్రభాస్ శైలిగా కనిపించి అభిమానులను మెప్పించారు. గత సినిమాలతో పోలిస్తే కాస్త వేగంగా స్టెప్పులు వేసి ఆశ్చర్యపరిచారు. చాలా కాలం తర్వాత ప్రభాస్‌ను ఇలాంటి పాటలో చూడటంతో అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పాటను భారీ సెట్లలో చిత్రీకరించినట్లుగా విజువల్స్ ద్వారా తెలుస్తోంది.

పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వ ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇదివరకే విడుదలైన టీజర్ సినిమాపై మంచి అంచనాలను క్రియేట్ చేయగా, ఇప్పుడు ఈ పాటతో ఆ ఆసక్తి మరింత పెరిగింది. ఈ సినిమాను సంక్రాంతి కానుకగా 2026 జనవరి 9న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు.

### మెగాస్టార్ చిరంజీవి చేతుల మీదుగా

# ప్రభాస్ 'స్పిరిట్' ప్రారంభం



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, 'యానిమల్' ఫేమ్ సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో రాబోతున్న భారీ చిత్రం 'స్పిరిట్' లాంఛనంగా ప్రారంభమైంది. ఈ చిత్ర పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెగాస్టార్ చిరంజీవి హాజరై, ముహూర్తం షాట్ కు క్లాప్ కొట్టారు. హైదరాబాద్‌లో ఆదివారం ఈ కార్యక్రమం వేడుకగా జరిగింది. ఈ సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి చిత్ర యూనిట్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హీరోయిన్ తృప్తి దిమ్రి, నిర్మాతలు భూషణ్ కుమార్, వంగా ప్రణయ్, శివ తదితరులు పాల్గొన్నారు.

ఈ సినిమాలో ప్రభాస్ ఒక పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్నారని చిత్రబృందం తెలిపింది. 'అర్జున్ రెడ్డి', 'యానిమల్' వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలతో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సందీప్ రెడ్డి వంగా ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండటంతో అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. ఈ చిత్రాన్ని టీ-సిరీస్, వంగా పిక్చర్స్ సంస్థలు నిర్మిస్తున్నాయి. సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలోనే అధికారికంగా ప్రకటిస్తామని తెలిపారు.

### నాగ చైతన్య కొత్త సినిమా పవర్‌ఫుల్ టైటిల్‌తో

# ఫస్ట్ లుక్ విడుదల



యువ సామ్రాట్ అక్కినేని నాగ చైతన్య తన పుట్టినరోజు సందర్భంగా అభిమానులకు ప్రత్యేక కానుక అందించారు. ఆయన కథానాయకుడిగా నటిస్తున్న 24వ చిత్రం (ఎన్‌సీ 24) టైటిల్‌ను, ఫస్ట్ లుక్‌ను చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. ఈ సినిమాకు 'వృషకర్మ' అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను ఖరారు చేశారు. సూపర్ స్టార్ మహేశ్ బాబు సోషల్ మీడియా ద్వారా ఈ టైటిల్ పోస్టర్‌ను విడుదల చేసి, నాగ చైతన్యకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. చైతన్య లుక్ ఆకట్టుకునేలా ఉందని ప్రశంసించారు.

'విరూపాక్ష' చిత్రంతో బ్లాక్‌బస్టర్ అందుకున్న కార్తీక్ దండు ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. 'వృషకర్మ' అనేది సంస్కృత పదం కాగా, తాను చేసే పనిపై పూర్తి శ్రద్ధ పెట్టి దాన్ని సాధించేవాడు (కార్య సాధకుడు) అని అర్థం. ఈ టైటిల్ నాగ చైతన్య పాత్ర స్వభావానికి అద్దం పడుతుందని చిత్ర యూనిట్ పేర్కొంది. మైథలాజికల్ థ్రిల్లర్ జానర్‌లో ఈ సినిమా తెరకెక్కుతోంది. 'విరూపాక్ష' తరహాలోనే ఉత్కంఠభరిత కథనంతో, అద్భుతమైన విజువల్స్‌తో ఈ సినిమా ఉండనుందని తెలుస్తోంది. ఈ చిత్రంలో నాగ చైతన్య సరసన మీ నాక్షి చౌ దరి కథానా యికగా నటి స్తున్నారు. 'కాంతారా' ఫేమ్ అజనీష్ బి లోక్‌నాథ్ సంగీతం అందిస్తున్నారు. ప్రముఖ దర్శకుడు సుకుమార్ రైటింగ్స్ భాగస్వామ్యంతో బీవీఎస్ఎన్ ప్ర సాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.




Edited, Printed, Published & Owned by **LEKKALA SREENU** and Published from D.NO: 4-14/5-201, Revenue Ward NO. 57, Aganampudi, Near Toll Gate, Duvvada, Talarivanipalem,VISAKHAPATNAM, AP-530049 and Printed at **Guddapuvalasa Ramani**, D.No. 18-135/1/1, Opp. Apollo Hospital, Pedagadhili, VISAKHAPATNAM, A.P.-530040. E-mail: Pathakamnews.ap@gmail.com, **Mobile No: 7097975757, Reg No. APTEL/25/A2082**